

అంతర్జాతీయ
మహిళా
దినోత్సవ
శుభాకాంక్షలు




# మనం
## ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

బుధవారం | 08 | మార్చి | 2023 | పేజీలు : 11




హోలీ ఆడుతున్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



హోలీ ఆడుతున్న కలెక్టర్ గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్



హోలీ ఆడుతున్న భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ అనుదీప్ దంపతులు

## కార్ల ర్యాలీ

వివరాలు 11లో..



# రంగుల హోలీ...ఆనందాల కేళీ...

### ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మిన్నంటిన సంబరాలు
### నేడూ కొన్ని ప్రాంతాల్లో పండుగ

**ఖమ్మం, మనం న్యూస్ :** రంగులు చల్లుకుటూ ఆనందాలతో కేరింతలు కొడుతూ హోలీ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంగళవారం హోలీ సంబరాలు మిన్నంటాయి. బుధవారమూ కొన్ని ప్రాంతాల్లో సంబరాలు జరపుకోనున్నారు. వార్తలు లోపలి పేజీల్లో..

## వంటింటి కుందేళ్లు కారు వీరు..

మహిళా శిరోమణులు..
ప్రజా ప్రతినిధులుగా..... అధికారులుగా
రాణిస్తున్న మహిళలు..
నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

వివరాలు 2లో..

## మహిళలు మహారాణులు...

రాజకీయాల్లో రాణిస్తున్న మహిళలు....
మగవారికి ధీటుగా
అన్ని రంగాల్లో ముందంజ..

వివరాలు 9లో..

## ప్రస్తుత ప్రపంచంలో మహిళలే అన్ని రంగాల్లో ముందున్నారు

ప్రపంచంలో స్త్రీ
లేని రంగం లేదు....
ఫోటోగ్రఫీలో తనకంటూ ప్రత్యేక
స్థానాన్ని సంపాదించుకున్న
మహిళా మణి పార్వతి

5 లో



## మహిళ సాధికారత సాధించి నప్పుడే నిజమైన గౌరవం

5 లో

# వంటింటి కుందేళ్లు కారు వీరు..

## మహిళా శిరోమణులు..

## ప్రజా ప్రతినిధులుగా..... అధికారులుగా రాణిస్తున్న మహిళలు..

## నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**(వైరా, మార్చి 7 (మనం న్యూస్ ) :** తాము వంటింటికి పరిమితం కాదని... అన్ని రంగాల్లో తాము రాణిస్తామని.. పురుషునికి ఏమాత్రం తాము తక్కువ కాదని.. చెప్పకనే చెబుతున్నారు వైరా మండల మహిళా అధికారులు.. ప్రజా ప్రతినిధులు..

వైరా మండలంలో పలువురు మహిళలు మండల స్థాయి ప్రజా ప్రతినిధులుగా ఉన్నత అధికారులుగా వార్డు స్థాయి కౌన్సిలర్లుగా అంతేకాక పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ద్వితీయ స్థాయి ఉద్యోగులుగా రాణిస్తున్నారు విధి నిర్వహణలో పురుషుని కంటే తాము సమర్థవంతంగా వ్యవహరించే సత్తా తమకు ఉందంటూ ప్రజలకు సేవ చేస్తామని రుజువు చేస్తున్నారు వైరా మండల అధికారులు ప్రజా ప్రతినిధులు.. వైరా మండల తాసిల్దారుగా అరుణ ఉన్నత విద్యను అభ్యసించి తాసిల్దార్ బాధ్యతల స్వీకరించి ప్రజలకు ఉత్తమ సేవలందిస్తున్నారు అంతేకాక మున్సిపల్ కమిషనర్ అనిత తోపాటు వైరా జడ్పీటిసి గా విశ్రాంత ఉపాధ్యాయురాలు నంబూరి కనకదుర్గ విశేష సేవలు అందిస్తున్నారు ఎంపీపీ వేల్పుల పావని ఉన్నత విద్యను అభ్యసించి ప్రజా సేవ చేసేలక్ష్యంతో మండల ప్రజా పరిషత్ సభ్యురాలుగా తమకంటూ ఒక గుర్తింపును తెచ్చి పెట్టుకున్నారు





అంతేకాక పలు ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళలు ఉన్నతంగా రాణిస్తున్నారు మున్సిపాలిటీ కౌన్సిలర్లుగా ఒకటో వార్డు కౌన్సిలర్ మరికంటి డేడి కుమారి, బత్తుల గీత ఎదునూరి మాదినేని సునీత లగడపాటి స్వరాజ్యం పనితి ఉష కన్నెగంటి సునీత కర్నాటి నందిని దారెల్లి పవిత్ర లక్ష్మీబాయి లు మహిళ కౌన్సిలర్ గా ఉన్నారు అంతేకాక గ్రామ స్థాయిలో సర్పంచులు కార్యదర్శులుగా ఎంపీటీసీలుగా రాణిస్తున్నారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇంటిని చక్కదిద్దటమే కాదని సమాజంలో తాము కూడా ప్రత్యేక భూమిక పోషిస్తామని ప్రభుత్వాలు మహిళా సాధికారికతనే లక్ష్యంగా పనిచేస్తే మహిళలు పురోభివృద్ధి సాధిస్తారని వారు తెలిపారు

# ఆ దేవుని దీవెనలే.. తమను కవచంలా కాపాడాయి..

## 'మద్దెల రవి'కి అభయాంజనేయ ఆలయకమిటీ ఘన సన్మానం..

**వైరా, మార్చి 7 (మనం న్యూస్) :** అభయాంజనేయ స్వామి నిండు చల్లని దీవెనలు .. తాము విధులు నిర్వహించేందుకు ఎటువంటి ఆటంకం లేకుండా కవచం లా నిలిచి తమను కాపాడాయని తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ రాష్ట్ర అధ్యక్షులు మద్దెల రవి పేర్కొన్నారు.. మంగళవారం వైరా రిజర్వాయర్ గుట్టలపై కొలువుదీరిన అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మద్దెల రవి ని శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2000 సంవత్సరం నుంచి మిషన్ భగీరథ కార్మికులు రిజర్వాయర్ వద్ద రేయనక పగలనకా విధులు నిర్వహించామని అప్పట్లో విద్యుత్ సౌకర్యం లేనప్పటికీ విష సర్పాల బారి నుండి వారిని ఎటువంటి దుర్ఘటనలు జరగకుండా ఆంజనేయ స్వామి కార్మికులందరినీ కాపాడి ప్రస్తుతం అందరూ సంతోషంగా ఉన్నారని ఆయన తెలిపారు ఆలయ కమిటీ ఆలయానికి సంబంధించి పలు సమస్యలను మద్దెల రవి దృష్టికి తీసుకెళ్లారు ఉన్నత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని రవి కమిటీకి హామీ ఇచ్చారు..



# ఇల్లందు పట్టణ గ్రామీణ ప్రాంతాలలో హోలీ నామమాత్రపు వేడుకలు

**ఇల్లందు, మార్చి 07 (మనం న్యూస్):** ఇల్లందు పట్టణ గ్రామీణ ప్రాంతాలలో మంగళవారం హోలీ పండుగ వేడుకలు జరుపుకున్నారు. సోమవారం రాత్రి 12 గంటల సమయంలో కామ దహనాన్ని నిర్వహించి మంగళవారం హోలీ రంగుల రంగులు పూసుకొని ఆనందోత్సవాల నడుమ వేడుకలు అంతంత మాత్రమే నిర్వహించుకున్నారు రాను రాను పండుగలు అంతరించిపోయే దశలోకి చేరుకున్నాయి అనడంలో అతిశయోక్తి లేదనే పరిస్థితులు పండగల నిర్వహణ కొనసాగుతుంది ముఖ్యంగా హిందూ పండుగలు నామమాత్రంగా నిర్వహించుకోవడం కొనసాగుతుంది హిందువులందర్నీ ముస్లిం గా మారుస్తామని ఓవైపు చాప కింద నీరులా మనతో ఉంటూ మన నెత్తిన చేయి పెట్టడానికి శతవిధాల ప్రయత్నాలు చేస్తూ అవకాశం దొరికిన కాడల్లా హిందూ అమ్మాయిలను ముస్లింలకి మారుస్తూ మార్చిన అనంతరం వదిలించుకొని మరో పెళ్లికి సిద్ధపడుతున్న అంతర్గత పోరు నిర్వహిస్తున్న ముస్లింలు మరోపక్క భారతదేశాన్ని క్రిస్టియన్ దేశంగా మారుస్తామని రకరకాల పేర్లతో పుట్టగొడుగుల పుట్టకొస్తున్న పాస్టర్లు బైబిల్ దేవుడు తరుపున వచ్చే చందా డబ్బుల కోసం మతాలు మార్చుకొని తిరుగుతున్న దుస్థితిలో హిందూ పండగలు పూర్తిగా రానున్న రోజుల్లో పుస్తకాల్లో ఫలానా పండుగ ఉండేది అని చెప్పుకునే రోజులు ఏర్పడతాయని మేధావి వర్గం పేర్కొంటుంది ఏదిఏమైనాప్పటికీ హిందూ బంధువులు జాగ్రత్త పడకపోతే చరిత్రలో ఓ పేజీ మిగిలిపోతుంది ఒకప్పుడు ఈ పండుగలు ఉండేటివి అనేటువంటి పరిస్థితి నుండి బయట పడాలంటే హిందూ బంధువులు ప్రతి పండుగని వేడుకల నిర్వహించుకోవాలని మేధావి వర్గం మేల్కొల్పుతుంది ఏది ఏమైనప్పటికీ హోలీ పండుగ దాని విశిష్టత పండుగ ఎందుకు నిర్వహించుకోవాలి అనే అంశాలను పరిశీలిస్తే

వసంత రుతు ఆగమనానికి సంకేతం. రాలే ఆకులు రాలుతూ ఉంటే , వచ్చే ఆకులు వస్తూ వుంటాయి. అదేవిధంగా , పాతకోరికలు మరుగున పడుతూ ఉంటే కొత్త కోరికలు చిగురులు తొడుగుతూ ఉంటాయన్నమాట. రంగులు లేని లోకం లేదు. లోకంలో లేని రంగులూ లేవు. అందుకు ప్రతీకగా



జరుపుకునే పండగే హోలీ. మనిషి జీవితం రాగరంజితంగా , సప్తవర్ణ శోభితంగా ఉండాలన్నది సందేశం. పురానగాథ ఏమిటంటే , లోకకల్యాణం కోసం దేవతల కోరిక మేరకు , తన స్నేహితుడైన వసంతుడిని వెంటబెట్టుకుని వెళ్లి , తపోదీక్షలో మునిగి ఉన్న పరమేశ్వరునిపై విరిబాణాలను సంధించి ఆయన మనస్సును చలింపజేసేందుకు ప్రయత్నిస్తాడు మన్మథుడు.తపోభంగం కావడంతో శివుడు తన మూడోకన్ను తెరిచి మన్మథుణ్ణి మసి చేస్తాడు. అయితే , మన్మథుడి భార్య రతీదేవి పార్వతీ దేవికి భక్తురాలు కావడంతో , సుమంగళిగా ఉండాలన్న వరాన్ని అనుగ్రహించింది పార్వతి ఆమెకు. ఆ వరభంగం కాకుండా ఉండేందుకు , మన్మథుణ్ణి తిరిగి బతికిస్తాడు పరమేశ్వరుడు. అయితే , అతను రతీదేవికి తప్ప మరెవరికీ తన రూపంలో కనిపించడు. రూపం కోల్పోయిన మన్మథుడు ఆనాటి నుంచి మనుషుల మనస్సులలో దాగి ఉండి , తన బాణాలద్వారా వారి అసలు పని నుంచి దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నాడు. ఇక్కడ మన్మథుడు అంటే మనస్సును మథించేవాడని అర్థం. మనిషిలో దాగి ఉన్న కామ , క్రోధ , లోభ , మోహ , మద , మాత్సర్యాలనే ఆరు అంతః శత్రువులు మనస్సును మథిస్తాయి.వాటినే అరిషడ్వర్గాలు అంటారు. మనిషిని పతనం చేసే ఈ ఆరుగుణాలనూ అదుపులో ఉంచుకోవాలని చెప్పేందుకే పరమేశ్వరుడు కామదేవుడిని భస్మం చేశాడు. ఈ సంఘటనను దృష్టిలో పెట్టుకునేందుకే , ఈశ్వరుడు కాముణ్ణి భస్మం చేసిన రోజైన ఫాల్గుణ శుద్ధపూర్ణిమకు ముందురోజు , గ్రామాలలో కామ దేవుని ప్రతిమను తయారు చేసి , ఊరేగింపుగా తీసు కెళ తారు. యువకులంతా



కలిసి కామదహనం చేస్తారు. ఫాల్గుణ పూర్ణిమనాడు పెళ్లికాని యువతీ యువకులు ఒకచోట చేరి , వసంతం కలిపిన నీటిని ఒకరిపై ఒకరు చల్లుకుంటారు. దీనిద్వారా వారికి గల పరస్పర ప్రేమను బహిరంగంగా వ్యక్తం చేసుకుంటారు. పెద్దలు వారి ప్రేమను ఆమోదిస్తారు.

**రాధాకృష్ణుల రంగుల కేళీ:**

రాధాకృష్ణులు ఓరోజున ఒకరి చేతులు ఒకరు పట్టుకుని వనవిహారం చేస్తుండగా రాధ చేతిపక్కన ఉన్న తన చేయి నల్లగా ఉండటం చూసి దిగులు పడ్డాడట కృష్ణుడు. అప్పుడు యశోదమ్మ 'నాయనా ! రాధమ్మ అసలు రంగు తెలియకుండా నువ్వు ఆమెపై రంగులు కలిపిన నీళ్లు పోయి' అని సలహా ఇచ్చిందట. దాంతో నల్లనయ్య రాధమీద రంగునీళ్లు పోశాడట. ఈ హఠాత్పరిణామానికి విస్తుపోయిన రాధ తను కూడా కృష్ణుని మీద రంగులు కలిపిన నీరు చిలకరిస్తూ కృష్ణునికి అందకుండా బయటకు పరుగులు తీసిందట. ఇలా రాధాకృష్ణులిద్దరూ ఒకరి మీద ఒకరు రంగునీళ్లు పోసుకోవడం చూసిన పురజనులు... ఆనందోత్సాహాలతో ఆనాడు రంగుల పండుగ చేసుకున్నారట. నాటినుంచి ప్రతి ఫాల్గుణ పున్నమినాడు ప్రజలందరూ ఒకరినొకరు రంగులతో ముంచెత్తుకోవడం , పెద్ద ఎత్తున పండుగలా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది.

**హోలికా పేరు మీదుగానే:**

హిరణ్యకశిపునికి హోలిక అనే సోదరి ఉండేదట. ఆమెకు అనేక దుష్టశక్తులతోపాటు మంటలలో దూకినా కాలిపోని వరం ఉంది. హోలిక చాలా దుష్టురాలు , దుర్మార్గురాలు. పసిపిల్లలను ఎత్తుకుపోయేది. తన కుమారుడయిన ప్రహ్లాదుడు హరినామ స్మరణ మానకపోయేసరికి హోలిక తన మేనల్లుడైన ప్రహ్లాదుణ్ణి ఒడిలో కూర్చోబెట్టుకుని అగ్నిలో దూకిందట. అయితే , హోలిక మాడిపోగా , ప్రహ్లాదుడు సురక్షితంగా బయట పడ్డాడు. దుష్టరాక్షసి పీడ వదిలిందన్న సంతోషంతో ప్రజలంతా ఆనందంతో ఒకరిపై ఒకరు రంగునీళ్లు చిమ్ముకుంటూ ఉత్సవం చేసుకున్నారట. హోలిక అనే రాక్షసి పేరు మీదుగా 'హోలీ' అనే పేరు వచ్చిందట.ఇవే కాకుండా హోలీ పండుగను వసంత రుతువు వస్తోందనడానికి సంకేతంగా భావిస్తారు. వసంతకాలం అంటే చెట్లు చిగిర్చి పూలు పూసే కాలం కదా ! అంటే మనలోని దుర్గుణాలనే ఎండుటాకులను రాల్చేసి , వాటి స్థానంలో ఉల్లాసం , ఉత్సాహం అనే సుగుణాలతో కూడిన లేలేత ఆకులను చిగురింపచేసుకోవాలి. ఈ రోజున ఏం చేస్తే మంచిదంటే... మహాలక్ష్మి ఫాల్గుణ పూర్ణిమ నాడే పాలకడలినుంచిఆవిర్భవించిందని , అందుకే ఈ వేళ లక్ష్మి అమ్మవారిని ఆరాధిస్తే సకల సంపదలూ చేకూరతాయని పురాణోక్తి.ఈ రోజున బాలకృష్ణుని ఊయలలో వేసి ఊపుతారు. అందుకే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో డోలోత్సవంగా జరుపుకుంటారు. అయ్యప్ప పందల రాజుకు కనపడింది ఫాల్గుణ శుద్ధ పూర్ణిమనాడేనని , కనుక ఈ వేళ అయ్యప్పకు పూజలు చేస్తే మంచిదని విశ్వాసం.అలాగే ఈ వేళ రతీమన్మథులను పూజించడమూ మంచిదే. అదేవిధంగా పిల్లలకు ప్రాణహాని తలపెట్టే ఢుండి అనే రాక్షసి పీడను వదిలించుకునేందుకు పరమేశ్వరుని ప్రసన్నం చేసుకోవాలి. హోలీపండుగ రోజున లేలేత మావిచిగుళ్లు తింటే సంవత్సరమంతా సంతోషంగా ఉంటారని శాస్త్రోక్తి..

# ప్రజాస్వామ్యానికి ప్రధమ శత్రువు బిజెపి

**– జిల్లా ప్లీనంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**



**భద్రాచలం, మార్చి 7 (మనం న్యూస్) :** ప్రజాస్వామ్యానికి ,లౌకిక తత్వానికి ప్రధమ శత్రువు బిజెపి అని తన మతోన్మాద చర్యల ద్వారా దేశంలో ప్రజల మధ్య సమైక్యతకు బిజెపి విగాథం కలిగిస్తుందని ప్రజా సంక్షేమం కోసం దేశ సమైక్యత కోసం బిజెపిని ఓడించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా ప్లీనం సమావేశానికి రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం జ్యోతి, కారం పుల్లయ్య, లిక్కి బాలరాజు అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా ప్లీనం సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రశాంతంగా ఉన్న ప్రజల మధ్య బిజెపి మత ఉద్రిక్తతలను రెచ్చగొడుతుందని విమర్శించారు. ఎన్నికల నాడు దేశ ప్రజలకు బిజెపి ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా అమలు చేయలేదని విమర్శించారు. దేశ సంపదను కొద్దిమంది బడా కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని పేర్కొన్నారు. అంబానీ, అదాని అభివృద్ధే దేశం అభివృద్ధి లాగా బిజెపి భావిస్తుందని తమ్మినేని పేర్కొన్నారు. దేశ ప్రజల కొనుగోలు శక్తి గణనీయంగా పడిపోయిందని ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని నిరుద్యోగం విపరీతంగా పెరిగిందని తమ్మినేని గుర్తు చేశారు. ధరల పెరుగుదలతో సామాన్య ప్రజానీకం అతలాకుతలం అవుతున్నారని బిజెపికి మాత్రం దేశంలోని సామాన్య ప్రజల గోడు పట్టడం లేదని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని తీసుకురావడం కోసమే బిజెపి రాజ్యాంగ వ్యవస్థలన్నిటిని ధ్వంసం చేస్తుందని సిపిఎం పేర్కొన్నది. ప్రజలమధ్య భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందటమే బిజెపి లక్ష్యంగా ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని, పారిశ్రామిక రంగాన్ని బిజెపి కేంద్ర ప్రభుత్వ విధానాలు పూర్తిగా నాశనం చేస్తున్నాయని పేర్కొన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రజల కొనుగోలు శక్తి పెంచాలని ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు .బిజెపి పాలనలో దేశంలో సామాజిక ,ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగాయని పేర్కొన్నారు. ప్రజాస్వామిక హక్కుల పైన పౌర హక్కుల పైన బిజెపి ఉన్మాదపూరితమైన దాడులను ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కరకట్ట నిర్మాణంపొడిగింపుకు భద్రాచలం అభివృద్ధికి 1000 కోట్లు నిధులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. గోదావరి వరదల సమయంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయటం కోసం సిపిఎం పోరాడుతుందని తెలిపారు. భద్రాచలం అభివృద్ధి, భద్రాచలం ప్రజల సంక్షేమం కోసం సిపిఎం అనేక పోరాటాలను, త్యాగాలను చేసిందని గుర్తు చేశారు. సిపిఎం పోరాటాలు ,సిపిఎం ప్రజాప్రతిని కృషి, సిపిఎం నాయకుల బలిదానాల వల్లనే భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి సాధించిందనిఅన్నారు. విద్యా, వైద్యం మౌలిక వసతుల కల్పనలో భద్రాచలం నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన సిపిఎం ప్రజాప్రతినిధులు కృషి చేశారని తమ్మినేని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో భద్రాచలం గడ్డపై ఎర్రజెండాను ఎగరేస్తామని ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కార్యకర్తలంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

**సిపిఎం నియోజకవర్గ కో కన్వీనర్ గా కారం పుల్లయ్య ఎన్నిక :**

సిపిఎం భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ కో కన్వీనర్ గా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య ఎన్నికయ్యారు. పార్టీ జిల్లా ప్లీనం లో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కారం పుల్లయ్యను కో కన్వీనర్ గా ప్రకటించారు. మచ్చా వెంకటేశ్వర్లకు తోడుగా పార్టీ కార్యక్రమాలను మరింత వేగంగా అన్ని గ్రామాల్లోకి తీసుకెళ్లడం కోసం కారం పుల్లయ్యను కోకన్వీనర్ గా నిర్ణయించింది. పార్టీ జిల్లా ప్లీనం సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మీడియా బాబురావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, సూడి కృష్ణారెడ్డి ,పార్టీ సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ములుగు జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏజే రమేష్, కొక్కెరపాటి పుల్లయ్య, కే బ్రహ్మాచారి, ఎంబి నర్సారెడ్డి ,పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర బాధ్యులు పిట్టల రవి, పార్టీ సీనియర్ నాయకులు ఎలమంచి రవికుమార్, ములుగు జిల్లా నాయకులు బి రెడ్డి సాంబశివ, దబ్బకట్ల లక్ష్మయ్య, రాజేందర్, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, గడ్డం స్వామి, మర్లపాటి రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య సన్నిధిలో ఘనంగా వసంతోత్సవం వేడుకలు



**భద్రాచలం, మార్చి 7 (మనం న్యూస్) :** ఈ నెల 30 న జరగనున్న సీతారాముల కళ్యాణానికి పాల్గుణ పౌర్ణమి సందర్భంగా ఈ రోజు నుంచి పనులు ప్రారంభించిన ఆలయ అధికారులు. రోలు రోకలి కి పూజలు చేసి ముత్తైదువులతో పసుపు కొమ్ములు దంచి పసుపు తయారు చేసి కళ్యాణ తలంబ్రాలు కలిపిన మహిళలు. అనంతరం డొలోత్సవం, వసంతోత్సవం వేడుకలు. తలంబ్రాలు కలపడానికి అధిక సంఖ్యలో ఆలయం వద్దకు కదిలి వచ్చిన మహిళలు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు, ఆలయ సిబ్బంది, పట్టణ ప్రముఖులు హాజరైనారు.

## హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి టౌన్, మార్చి 7 (మనం న్యూస్):** సత్తుపల్లి పట్టణంలో వివిధ వ్యాపారాలు చేస్తూ నివాసం ఉంటున్న రాజస్థానీ, బీహార్, ఉత్తరప్రదేశ్ కు చెందిన మార్వాడీలు లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన హోలీ వేడుకల్లో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. మార్వాడిలతో కలిసి ఆటపాట ఆడి ఎమ్మెల్యే సండ్ర వారికి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.మన సంస్కృతి, సాంప్రదాయాలను పండుగలు చాటి చెబుతాయని ఎమ్మెల్యే సండ్ర పేర్కొన్నారు. భారతదేశంలో మనం జరుపుకునే పండుగలు ఎంతో గొప్పవని, ప్రతి పండుగకు ఒక ప్రత్యేక విశిష్టత ఉందన్నారు. హోలీ వేడుకలను ప్రతి సంవత్సరం దేశం మొత్తం ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తమ ఆచారాలు, సాంప్రదాయాల గురించి తెలియజెప్పాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే సండ్ర స్పష్టం చేశారు.

# ఏకులపోతమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే తాటి



**దమ్మపేట, మార్చి 7 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మెద్దుల గూడెం గ్రామ శివారులో ఏం చేసి అన్న శ్రీ ఏకులు పోతమ్మ అమ్మవారి తిరుణాల మహోత్సవ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే టి పి సి సి ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు తాటి వెంకటేశ్వర్లకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు తదనంతరం శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మురహరి రాంబాబు దొడ్డ రమేష్ దొడ్డ భాస్కరరావు సత్యనారాయణ ఆలయ కమిటీ వారు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ నాయకులు సీతారాం మృతి

**– పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి తుమ్మల**



**దమ్మపేట, మార్చి 7 (మనం న్యూస్) :** భద్రాద్రి జిల్లా,దమ్మపేట మండలం మందలపల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు నలగుల్ల సీతారాం సోమవారం రాత్రి రోడ్ ప్రమాదంలో మరణించారు, వారి పార్థివదేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చడం జరిగింది. వారి వెంట పమోయిల్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ ,జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు ,ఎంపీటీసీ దేవరపల్లి బుజ్జియ్య ,మండల అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరరావు ,నాయకులు నలగుల్ల సత్యనారాయణ మన్యం రమేష్ బాబు ,కో ఆప్షన్ ఎంపీటీసీ బుడే ఎస్కే అబ్బాస్ అలీ కేవీ సత్యనారాయణ తదితరులు ఉన్నారు

## సీతారాం పార్థివదేహానికి నివాళులర్పించిన తాటి



**దమ్మపేట, మార్చి 7 (మనం న్యూస్) :** దమ్మపేట మండలం మందలపల్లి గ్రామంలో నల్లగళ్ళ సీతారాం సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే టి పి సి సి ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు నల్లగుల్ల సీతారాం నివాసానికి వెళ్లి వారి పార్థివదేహానికి పూలమా లవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో లచ్చయ్య దొర , మీసేవ రామారావు , చీమల కృష్ణ , వలి పాషా మురహరి రాంబాబు , ధర్మ హీరో హోండా మోహన్ రాంబాబు అడపా కృష్ణయ్య , తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రూప్ 4 అభ్యర్థులకు ఉచిత శిక్షణ



**భద్రాచలం, మార్చి 7 (మనం న్యూస్) :** గిరిజన అభ్యర్థులు అధిక సంఖ్యలో ఉద్యోగాలు సాధించేలా ఐటీడీఏ ద్వారా సహకారం అందించడం కొరకు ఐటీడీఏ భద్రాచలం వారి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం , ఖమ్మం జిల్లాలో గల గిరిజన నిరుద్యోగ యువతీ ,యువకులకు గ్రూప్– 4 ,ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షల కై రెండు నెలలు ఉచిత శిక్షణ కల్పించుటకు దరఖాస్తులను స్వీకరించబడునని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి గౌతం పో ట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల గ్రూప్ –4, ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలకు పోటీ పడే గిరిజన యువతి, యువకులు గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్ ,టి ఎస్ పి ఎస్ సి గ్రూప్– 4 ,అప్లికేషన్ ఫామ్, పాస్ ఫోటో, కులము, ఆదాయం ,ఆధార్ కార్డు ,స్టడీ పత్రాలతో భవిత సెల్ ఐటిడిఏ భద్రాచలం ,యూత్ ట్రైనింగ్ సెంటర్, సుదిమల్ల– ఇల్లందు/ యూత్ ట్రైనింగ్ సెంటర్ మద్దులపల్లి ఖమ్మం నందు ఈనెల 13 తేదీ లోగా దరఖాస్తు చేసుకొనగలరని ,ఇంకా వివరాలకు వై టి సి ఇల్లందు 8 1 0 6 1 4 1 5 05 ,వై టి సి ఖమ్మం 9 6 7 6 7 4 4 7 4 2,భవిత సెల్ ఐటీడీఏ భద్రాచలం 8 1 4 3 8 4 0 9 0 6 ఫోన్ నెంబర్లను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఆయన కోరారు.

**Passport missing**

The passports of B Mohana Reddy couple of Nidanapuram village of Madhira Mandal have lost their passports.Those who find lost things on the way from Nidanapuram to Madhira can call on these number 9 7 0 4 8 0 3 7 1 7 , P o s s p o r t s numbers:1)N77402032)N4083890

**ప్రకటన**

మధిర మండలం నిదానపురం గ్రామానికి చెందిన బి మోహన్ రెడ్డి దంపతుల పాస్ పోర్ట్సు పోయినవి. నిదానపురం నుండి మధిర వచ్చే దారిలో పోయినవి దొరికిన వారు ఈ నంబర్లకు 9704803717 ఫోన్ చేసి తెలపగలరు. పాస్ పోర్ట్సు నంబర్:1)N7740203 , 2)N4083890

# హోలీ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా

**మణుగూరు, మార్చి 7 (మనం న్యూస్) :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పినపాక శాసనసభ్యులు ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, యువజనవిభాగం నాయకులు, పలువురు ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో హోలీ వేడుకలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ హోలీ పండుగలు మన సాంస్కృతిని చాటి చెప్తాయన్నారు, చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని వయసులో వారు ఎంతో సంతోషంగా హోలీ జరుపుకోవడం ఆనాదిగా వస్తుందన్నారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని పండుగలను ప్రజలు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు, మన సాంస్కృతి సాంప్రదాయాలను పండగలు చాటి చెబుతాయని పేర్కొన్నారు, భారతదేశంలో మనం జరుపుకునే పండుగలు ఎంతో గొప్పవి ప్రతి పండుగకు ఒక ప్రత్యేక విశిష్టత ఉందన్నారు, హోలీ వేడుకలను ప్రతి సంవత్సరం దేశం మొత్తం ఎంతో ఘనంగా జరుపుకుంటారని తెలిపారు, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తమ ఆచార సంప్రదాయాల గురించి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు, తెలంగాణ రాష్ట్ర మరియు, జిల్లా, పినపాక నియోజకవర్గ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

**హోలి వేడుకల్లో మణుగూరు సబ్ డివిజన్ పోలీస్ అధికారులు :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , పినపాక శాసనసభ్యులు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ని మర్యాదపూర్వకంగా కలిసి రంగులు చల్లి హోలీ శుభాకాంక్షలు తెలియజేసిన. మణుగూరు డిఎస్పి కెవి రాఘవేంద్రరావు , మణుగూరు సిఐ ముత్యం రమేష్ , ఈ. బయ్యారం సిఐ బూర రాజగోపాల్ , అశ్వాపురం సిఐ చెన్నూరి శ్రీనివాస్, ఎస్ఐ రాజకుమార్, పలువురు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా హోలీ వేడుకలు



**కారేపల్లి రూరల్, మార్చి 7 (మనం న్యూస్) :** మండలంలో మంగవారం ఘనంగా హోలీ వేడుకలు నిర్వహించారు. ఉదయం నుండి పలురకాల రంగులతొ చిన్నా పెద్దా తేడాలేకుండా తమ తమ స్నేహితులకు రంగులు చల్లారు. యువత రాత్రి కామదహనం చేసిన సమయం నుండి పలు గ్రామాలలొ హోలీ సంబరాలు ఉయదం వరకు కొనసాగాయి. మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలొ హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంగు చల్లుకుంటూ నృత్యాలు చేశారు. మండల అధికారులు, ప్రజాప్రతినిధులు మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాశ్, టిపిసిసి మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, సిపిఐ మండల కార్యదర్శి బోళ్ళ రామస్వామి, టిపిడి గ్రామ శాఖా అధ్యక్షుడు ఎండి యాకూడ్ అలి, న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వై ప్రకాశ్ మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు సమానమని చాటి చెప్పే పండుగ హోలీ అన్నారు. మనుషుల మధ్య ఎటువంటి బేధాభిప్రాయాలు ఉన్నా రంగుల చల్లుకుంటూ కేరింతలు కొడుతూ ఉత్సాహంగా ప్రతి ఒక్కరూ పండుగ జరుపుకోవడం హోలీకి మాత్రమే ఉన్న ప్రేత్యకగా పేర్కోన్నారు.

# కళ్యాణం.....కమనీయం

- వైభవంగా వెంకటేశ్వరస్వామి కళ్యాణం
- భారీగా హాజరైన మహిళలు
- కళ్యాణ క్రతువును వివరించిన అర్చకులు
- శ్రద్ధగా ఆలకించిన భక్తులు

**కారేపల్లి, మార్చి 7 (మనం న్యూస్) :**

కారేపల్లిలోని శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం మంగళవారం కమనీయంగా, కన్నుల పండుగగా, వైభవంగా జరిగింది. హోలీ పండుగ రోజున ప్రతి సంవత్సరం జరిగే కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలొ కళ్యాణ అర్చకులు గుదుంబై రవికిరాణాచార్యులు, మురళికృష్ణ శర్మలు స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించారు. తెర్దారుపల్లికి చెందిన పెండ్యాల లక్ష్మినారాయణ, నాగమణి, పెండ్యాల జగదీష్, కుసుమ, పెండ్యాల ఉదయ్‌బాస్కర్, రమారాజేశ్వరి, వెన్ను హనుమంతరావు, స్పందన, పోతునూక నాగేశ్వరరావు, రేవతి దంపతులు పీటలపై కూర్చోని కళ్యాణ క్రతువును నిర్వహించారు. కళ్యాణం నిర్వహిస్తున్న పూజారి రవికిరణాచార్యులు కళ్యాణ క్రతువుకు సంబంధించిన ఒక్కొక్క ఘట్టాన్ని వివరిస్తూ, వాటికి తగు ఉదాహరణలు చెపుతూ శ్రాస్త్రోక్తంగా భక్తులకు వివరించగా భక్తులు సైతం శ్రద్దగా ఆలకించి, స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని ఆసక్తిగా తిలకించారు. అనంతరం పెండ్యాల లక్ష్మినారాయణ కుటుంభ సభ్యులు ఆలయానికి అబివృద్ధికై లక్ష నూటపదహారు రూపాయల చెక్కును డిపాజిట్ చేయడానికి విరాళంగా దేవాదాయ శాఖా అధికారులు నల్లమోతు శేషయ్య, పగడాల మోహన్ కృష్ణకు



అందచేశారు. అనంతరం అర్చకులు పీటలపై కూర్చున్న వారికి ఆశీర్వచనం, స్వామి వారి తలంబ్రాలు అందచేశారు. కళ్యాణ మహోత్సవానికి దేవాదాయ శాకా సిబ్బంది నల్లమోతు శేషయ్య, పగడాల మోహన్ కృష్ణలు ఏర్పాట్లు చేశారు. కాగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, టిపిసిసి మహాళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల కళ్యాణాన్ని వీక్షించి స్వామివారికి పూజలు నిర్వహించారు.

# ముగ్గురు గర్భిణి మహిళలకు రక్తదానం

**భద్రాచలం, మార్చి 7**

**(మనం న్యూస్) :**



భద్రాచల పట్టణం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ప్రసవం కోసం వచ్చిన గర్భిణి మహిళలకు రక్త పరిమాణ శాతం తక్కువగా ఉండటంతో వైద్యులు ఎమర్జెన్సీగా రక్తం ఎక్కించాలని చెప్పడంతో, రక్తం కోసం ఆశ్రయించగా వెంటనే స్పందించి చర్ల మండలం తిమ్మరిగూడెం గ్రామానికి చెందిన గర్భిణి మహిళ పోడియం లక్ష్మి కి , అలాగే మూడు రోజుల బాబు పోడియం లక్ష్మి లకు ఆర్ ఆర్ కె వాహిని జూనియర్ కళాశాల చైర్మన్ జీవి మహేశ్వరరావు బి పాజిటివ్ రక్తాన్ని, అలాగే ములుగు జిల్లా కొండాపురం గ్రామానికి చెందిన సోయం రాని అనే మహిళకు నరేష్ ఓ పాజిటివ్ రక్తాన్ని అలాగే చర్ల మండలం గోమ్ముగూడెం గ్రామానికి చెందిన జి. పూర్ణ గర్భిణీ మహిళకు శ్రీకాంత్ ఏ పాజిటివ్ రక్తాన్ని రక్తదానం చేసే ప్రాణాపాస్థితిలో ఉన్న మహిళను ఆదుకున్నారు.ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి మాట్లాడుతూ ప్రతిరోజు సరైన సమయంలో రక్తం అందక చనిపోతునటువంటి పరిస్థితులు ఉంటున్నాయి. కావున స్వచ్ఛందంగా యువత విద్యార్థులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు . అలాగే రానున్నది వేసకాలం కావడంతో రక్తం కొరత చాలా ఎక్కువగా ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు.

# గుండెపోటుతో సిపిఐ కార్యకర్త అంజయ్య మృతి



**ఖమ్మం రూరల్, మార్చి 7 (మనం న్యూస్) :**

ఖమ్మం రూరల్ మండలం గూడూరు పాడు గ్రామానికి చెందిన సిపిఐ కార్యకర్త అంజయ్య (52 ) సోమవారం రాత్రి 11 గంటలకు గుండెపోటుతో హఠాన్మరణం చెందినారు. మంగళవారం సిపిఐ జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్, మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ మృతదేహాన్ని సందర్శించి ఎర్రజెండాను కప్పి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం కమలాకర్ మాట్లాడుతూ... అంజయ్య మృతి కుటుంబానికీ,పార్టీకి కూడా తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలను కమ్యూనిస్టు పార్టీ కోల్పోవడం విచారకరమని ఆన్నారు.ఆ కుటుంబానికి కమ్యూనిస్టు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మృతుడికి మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో గ్రామ సర్పంచ్ బండి ఉపేందర్, గూడూరు పాడు గ్రామ శాఖ కార్యదర్శి మారుతి రామారావు, సిపిఐ నాయకులు కర్ణం పెద్ద ఉపేందర్, పల్లపాటి అప్పారావు, శీలం రామయ్య, శీలం ఉపేందర్, గడ్డికొప్పుల సంగయ్య,గడిగొప్పుల శీను, బైరబోయిన వెంకన్న, గడిగోప్పల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు

# మండలంలో ఘనంగా హోలీ వేడుకలు..



**దుమ్ముగూడెం,**

**మార్చి 7 (మనం న్యూస్)**

దుమ్ముగూడెం మండలంలో పలు గ్రామాలలో హోలీ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. మండలంలోని ప్రతి గ్రామంలోని యువత, చిన్నారులు, పెద్దలు ఎంతో ఉత్సాహంతో ఈ హోలీ వేడుకల్లో పాల్గొని కేరింతలు కొట్టారు. ముఖ్యంగా యువత తమ తమ స్నేహితులను కలుపుకొని గ్రామాల్లో తిరుగుతూ, రంగుల పులుముకొని కేరింతలు కొడుతూ, హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఎంతో ఉత్సాహంగా ఈ హోలీ పండుగను జరుపుకున్నారు.

# కమనీయం, రమణీయం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం

**దుమ్ముగూడెం, మార్చి 7**

**(మనం న్యూస్) :**



దుమ్ముగూడెం మండలం లో గల పవిత్ర గోదావరి నది తీరాన సున్నంబట్టి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణ తంతులో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, స్వామివారి అమ్మవార్ల ప్రవరలు, యజ్ఞోపవీత ధారణ, నూతన వస్త్రాల సమర్పణ, జిలకర బెల్లం, మాంగల్య ధారణ, తలంబ్రాల వేడుక వంటి కార్యక్రమాలను ఆలయ అర్చకులు వేదమంత్రాల సాక్షిగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళ సాధికారత సాధించినప్పుడే మహిళలకు నిజమైన గౌరవం

## – అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలువురు మహిళల అభిప్రాయాలు

**తిరుమలాయపాలెం, మార్చి 7 (మనం న్యూస్) :** సమాజంలో మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు మహిళలకు చట్టసభల్లో 50% రిజర్వేషన్ కల్పించి గౌరవించాలని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలు మహిళా నాయకురాలు కోరుతున్నారు సమాజంలో స్త్రీ పాత్ర ఎంతో ముఖ్యమని స్త్రీ లేనిదే సమాజ ఉనికి లేదని స్త్రీల పట్ల ప్రతి ఒక్కరు గౌరవప్రదంగా నడుచుకోవాలని మహిళలు కోరుతున్నారు ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన జరుగు ప్రపంచ మహిళా దినోత్సవాన్ని వివిధ దేశాల్లో నిర్వహిస్తున్నారు మహిళలు సామాజిక సామ్యవాద రాజకీయ హాలో రాణించినప్పుడే వాళ్లకు నిజమైన గౌరవం దక్కుతుందని అభిప్రాయపడుతున్నారు భారతదేశంలో గత కొన్ని సంవత్సరాలుగా తల్లి గర్భంలోనే ఆడ శిశువును తొలగించుట వలన ఇప్పుడు దేశంలో మహిళల కొరత ఏర్పడిందని ఒక మహిళకు ఐదుగురు పురుషులు ఉన్నారని భారతదేశంలో మహిళల కంటే పురుషులు ఎక్కువ ఉన్నారని దీనివల్ల మానవ సమాజానికి పెనుముప్పు వాటిల్లుతుందని మేధావులు అభిప్రాయపడుతున్నారు ప్రతి దేశంలో మహిళలకు ఎంతో గౌరవిస్తున్నారు కానీ భారతదేశంలో ఇప్పటికి మహిళలపై లైంగిక దాడులు అణిచివేత పురుషులకు మహిళలకు వివక్షత చూపుతూ వస్తున్నారని అన్నారు 75 సంవత్సరాల వసంతంలో కూడా మహిళలకు ఇంకా రక్షణ లేకుండా పోయిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**ప్రతి ఆడపిల్లలు విద్యనభ్యసించినప్పుడే వారికి నిజమైన గౌరవం : కస్తూరిబా గాంధీ స్పెషల్ ఆఫీసర్ రమాకుమారి**



ప్రతి ఆడపిల్లలు విద్య అభ్యసించినప్పుడే వారికి నిజమైన గౌరవం ఏర్పడుతుందని ప్రతి ఆడపిల్ల తన స్వయం శక్తితో జీవించగలరని ఆడపిల్లలను కి జన్మనిచ్చిన తల్లిదండ్రులు ప్రతి ఒక్కరిని చదివించాలని ఆమె కోరారు.

**మహిళలపై మగవారి పెత్తనం పోవాలి : పిఓడబ్ల్యూ నాయకురాలు గోకినపల్లి సరోజన**



మహిళలపై మగవారి పెత్తనం పోయినప్పుడే వారికి నిజమైన స్వేచ్ఛ లభిస్తుందని ప్రతి రంగాల్లో మహిళలు రాణించాలంటే మగవారు వంటింటికే పరిమితం చేయొద్దని వారు చేసే పనిలో నైపుణ్యాన్ని గుర్తించి వారిని స్వేచ్ఛగా వదిలినప్పుడు అద్భుతమైన విజయాలు సాధిస్తారని ఆమె అన్నారు.

**ప్రతి మహిళ ప్రశ్నించేతత్వం నేర్చుకోవాలి : ఐకెపి ఎపిఎం అలివేలు మంగ**



సమాజంలో మహిళలు మహిళ సాధికారత సాధించినప్పుడే వారికి నిజమైన గౌరవం దక్కుతుందని ప్రతి మహిళ ప్రశ్నించే తత్వం నేర్చుకోవాలని మగవారిపై ఆధారపడకుండా స్వయం శక్తితో ఎదగాలని సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ఆమె అన్నారు.

**మహిళా రాజకీయ నాయకులను గౌరవించాలి : పిసిసి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకులు రామసహాయం మాధవరెడ్డి**



చట్ట సవరణలో మహిళలకు రిజర్వేషన్ తో పాటు మహిళా రాజకీయ నాయకులను గౌరవించాలని మహిళ రాజకీయ నాయకులను ఎంతోమంది సోషల్ మీడియాలను పత్రికల్లోనూ విమర్శిస్తున్నారని దానిని మేము పూర్తిగా ఖండిస్తున్నామని మహిళలు పురుషులకు సమానంగా సమాజాభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారని అన్నారు.

# బూత్ అధ్యక్షురాలుకు ఆర్థిక సాయం



**కల్లూరు, మార్చి 7 (మనం న్యూస్) :** మండలంలో చిన్నకోరుకొండి గ్రామపంచాయతీ నందు 60వ బూత్ అధ్యక్షురాలు మాడుగుల మంగమ్మ భర్త హుసేన్ గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు చెన్నూరు, పెద్దకోరుకోండి గ్రామాల మధ్య ప్రధాన రహదారి లో జరిగిన బైక్ యాక్సిడెంట్ లో మృతి చెందారు.కేవలం వ్యవసాయ కూలి పనులపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న మాడుగుల మంగమ్మ కుటుంబానికి భర్తే పెద్ద దిక్కు.అందులోనూ ముగ్గురు ఆడపిల్లలే వారి సంతానం.ఒక్కసారిగా పెద్ద దిక్కును కోల్పోవడంతో బూతు అధ్యక్షురాలుని ఆదుకోవాలని బి జె పి మండల పార్టీ నాయకత్వం అద్వర్యంలో రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందించటం జరిగింది.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఈవూరి నాగేశ్వరావు,జిల్లా దళిత మోర్చా కార్యదర్శి మాడుగుల చిన్ని కృష్ణ,వెన్నవల్లి శక్తి కేంద్ర ఇంచార్జి కామిశెట్టి రంగారావు, వడ్లమూడి శ్రీనివాసరావు, 60 బూత్ అధ్యక్షులు, గుమ్మ గంగరాజు , సీనియర్ కార్యకర్త, మాడుగుల వెంకటేశ్వర్లు, వెంకట్ పాల్గొని పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు.

# దివ్యాంగుల శరణాలయం 'శాంతి నిలయం'కు కూలర్ బహుకరణ

**బోనకల్, మార్చి 7 (మనం న్యూస్):** మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బోనకల్ మండల కేంద్రంలో ఉన్న మానసిక వికలాంగుల శరణాలయం 'శాంతి నిలయం'కు మంగళవారం కూలర్ బహుకరించారు. వైరా పట్టణ వాస్తవ్యులు నరాల అన్నపూర్ణ కుమారుడు క్రీ.శే. నరాల మహేష్ రెడ్డి పుట్టినరోజు (జయంతి) సందర్భంగా కూలర్ ను వితరణగా అందజేశారు. అనంతరం శాంతి నిలయంలోని అనాధ పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ అవరోధాలను అధిగమిస్తూ ఆదర్శంగా జీవిస్తున్న దివ్యాంగులకు సమాజం చేయూత ఇవ్వాలని, ప్రతి ఒక్కరూ సమాజం పట్ల బాధ్యత, సేవా గుణంతో జీవించడానికి ప్రయత్నం చేయాలని సూచించారు. శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ ఆల్ ఫీ, సిస్టర్ బిజిలీ మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్న తరుణంలో శాంతి నిలయం లోని దివ్యంగులకు సౌకర్యంగా ఉండే కూలర్ బహుకరించిన మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, కార్యదర్శి గుడిమెట్ల మోహనరావు, సభ్యులు నరాల అన్నపూర్ణ, గుర్రాల నరసింహారెడ్డి, పాతకొట్టు బాలకృష్ణారెడ్డి, పాతకొట్టు సాయి దీప్తి, బొగ్గుల సత్యం రెడ్డి, శాంతి నిలయం సిస్టర్స్ రొజిలియా, స్మృతి, సంజనా పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గిరి ప్రదక్షణ

**ఎర్రుపాలెం, మార్చి 7 (మనం న్యూస్):** ఓం నమో వెంకటేశాయ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు మంగళవారం పౌర్ణమి సందర్భంగా శ్రీ పద్మావతి అలివేలుమంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారు గిరి ప్రదక్షణ గావించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్చకులు మరియు సిబ్బంది భక్తులు పాల్గొనడం జరిగింది. అనంతరం ప్రసాద వితరణ చేయడం జరిగింది.



# అన్ని రాజకీయ పార్టీలది అదే తీరు, పద్ధతి...

**– మార్చుకోకపోతే ప్రజా కోర్టులో శిక్ష తప్పదు**

**– భూకబ్జాదారుల నుంచి భద్రాచలాన్ని కాపాడండి**

**– సంచలనం రేపుతున్న మావోయిస్టు ఆజాద్ పేరుతో లేఖ విడుదల**

**భద్రాచలం, మార్చి 7 (మనం న్యూస్) :** భద్రాచలం పట్టణంలో ఐటీడీఏ వెనక చెరువు సర్వే నెంబర్ ఐఐఐ /5 లోగల 4. 15 ఎకరాల ప్రభుత్వ భూమిని వివిధ రాజకీయ పార్టీల నాయుకులు స్థానిక రెవిన్యూ, పోలీసుల సమన్వయంతో బోగాల శ్రీనువాసురెడ్డి (కాంగ్రెస్ పార్టీ), కొడాలి శ్రీని వాసు రావు ( టిడిపి) పార్టీ), రావులపల్లి రాంప్రసాద్ సిపిఐ, స్థానిక తహశీల్దార్ శ్రీవాసు రావు, ఆక్రమంగా కబ్జా చేశారు. రాజుపేట కాలనీలో చైతన్య స్కూల్ ఎదురుగా పాల్ రాజు స్థాపించిన క్రిస్టియన్ సంస్థలకు సంబంధించిన సర్వే నంబర్ 52/2, 52/46, 53/5/2 లో గల 3. ఎకరాల భూమి వాసిరెడ్డి దుర్గయ్య (ఎట్టపాక) సంబందించిన 3 ఎకరాల భూమి మొత్తం 6. ఎకారాలు రావులపల్లి రాంప్రసాద్ సిపిఐ ఆక్రమంగా అక్రమించి కబ్జా చేసి పట్టా చేయించుకున్నాడు. వీళ్ళంతా స్థానిక ఎమ్మెల్యే నీ అడ్డం పెట్టుకొని, స్థానిక మంత్రి బందువునున్ని చెప్పుకుంటు ఆదివాసి సంఘాలపైన ఒత్తిడి తెచ్చి భూముల కబ్బాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి దోపిడి దౌర్జన్యలకు వ్యతిరేఖంగా తమదైన పద్దతులలో ఆదివాసీ సంఘాలు జుల్– జంగిల్ జమీన్ కోసం కోమరం భీమ్ లాగా భూముల స్వాధీనం కోసం సాయుధ పోరాటం చేసి తమ ప్రాంతాలలో ఉత్పత్తి వనరులను రక్షించుకుంటూ ప్రజల ప్రమేయంతో ప్రజలకోసం పోరాడాలని పిలుపునిస్తున్నాం. దండకార్యణంలోని జనతన సర్కాల్ తరహాలో పోరాటం చేసి రాజకీయ పార్టీల నాయకులు కబ్జాచేసిన భూమిని తిరిగి భూమి లేని నిరు పేద ఆదివాసీ ప్రజలకు పంచాలని కోరుతున్నాం. ఆదివాసీ ప్రజలు భూస్వాధీనం కోసం సాయుధ పోరాటం ద్వారా స్వాధీనం చేసుకోవాలని పిలుపునిస్తున్నాం. మీ పోరాటలకు మావోయిస్టు పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుంది. ఇలాంటి పోరాటలకు అడ్డు వచ్చే రాజకీయ పార్టీల నాయకులను ప్రజా కోర్టులలో విచారించి తగిన శిక్ష తప్పదని హెచ్చరిస్తున్నాం. ఆ భూస్వాదాన సాయుధ పోరాటలు వర్ధిల్లాలి.. జల్ జింగిల్ – జమిన్ నినాదం దోపిడి గురవుతున్ని ప్రజల నినాదంగా మారాలి! ఆ లేఖలో పేర్కొన్నారు.




# ప్రస్తుత ప్రపంచంలో మహిళలే అన్ని రంగాల్లో ముందున్నారు – ప్రపంచంలో స్త్రీ లేని రంగం లేదు

**– ఫొటోగ్రఫీలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న మహిళా మణి పార్వతి**

**– అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పార్వతిపై "మనం" ప్రత్యేక కథనం...**

**మధిర, మార్చి 7 (మనం న్యూస్):** ప్రపంచవ్యాప్తంగా మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక విజయాలను గౌరవించడానికి ఏటా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటారు. ఈరోజుని కొన్ని దేశాలు సెలవు దినంగా ప్రకటించారు. లింగ సమానత్వం, మహిళలకు సమాన హక్కులు కావాలంటూ ఎంతో మంది ఇప్పటికీ పోరాటం చేస్తూనే ఉన్నారు. మహిళా దినోత్సవం పుట్టుక వెనుక దాదాపు 15 వేల మంది అతివల అడుగులు ఉన్నాయి. పురుషులతో సమానమైన హక్కుల కావాలంటూ 1908 లో న్యూయార్క్ లో భారీ ఎత్తు ప్రదర్శన నిర్వహించారు. అలా 1909 లో అమెరికాకు చెందిన సోషలిస్టు పార్టీ జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది. వంటింటికే పరిమితం కాకుండా వివిధ రంగాల్లో అంతర్జాతీయ మహిళా లోకం వివిధ రంగాల్లో రాణిస్తూ మగవారికి ఏమాత్రం తీసుకొని విధంగా అద్భుత విజయాలను సాధిస్తున్నారు. అందులో భాగంగా మన మధిర ప్రాంత మహిళా మణి ఫోటోగ్రఫీ రంగంలో రాణిస్తూ ప్రాంత ప్రజల ఆదరాభిమానాలను పొందుతునారు .అంతేకాకుండా మధిర మండల ఫోటోగ్రఫీ అసోసియేషన్ కు అధ్యక్షులు ప్రముఖుల ప్రశంసలు పొందుతున్నారు ఆమె మన నేటి మహిళ పార్వతి. మధిర మెయిన్ బజార్లో పోలీస్ స్టేషన్ ఎదురుగా ఓం సాయి ఫోటో స్టూడియో స్థాపించి మహిళా మణులు ఎందరికో స్ఫూర్తి దాతగా నిలిచారు.ఈరోజు రేపటి జ్ఞాపకం గడిచిన రోజులు జ్ఞాపకాలని కాలగర్భంలో కలిసిపోయి తిరిగి వెనక్కి తీసుకు రాలేని మధుర జ్ఞాపకాలను తన కెమెరాతో క్లిక్ అనిపించి తరతరాలకు దించే తీపి జ్ఞాపకాలుగా నిలిపె ఫొటోస్ తీస్తూ అత్యంత నైపుణ్యం కనబరుస్తూ అనేక



అవార్డులు రివార్డులు పొందిన మన పార్వతి ఈనాటి మహిళా మణులకు ఆదర్శం.ఆమెకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు.

# అతివలకు అండగా కేసీఆర్ ప్రభుత్వం

**– అన్నింటా ఆడ బిడ్డలకే అగ్ర తాంబులం**
**– శిశువు నుంచి వృద్ధురాలి దాకా సంక్షేమ కార్యక్రమాలు**
**– మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కోసం పార్లమెంట్ లో పోరాటం**
**– తెలంగాణాలో మహిళలకు పెరిగిన గౌరవం**
**– మహిళలకు ఎంపీ నామ నాగేశ్వరరావు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు**



**ఖమ్మం, మార్చి 7 (మనం బ్యూరో) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడ ఆయన పత్రికలకు ఓ ప్రకటన విడుదల చేశారు. కేసీఆర్ ప్రభుత్వం అతివలకు అన్ని విధాలా అండగా ఉంటూ ప్రతి పథకంలోను మహిళలకు అగ్ర తాంబులం ఇస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వారిలో ఆత్మ విశ్వాసాన్ని నింపుతూ ఆర్థిక స్వాలంబన కలిగిస్తున్నదని అన్నారు. విద్య, వైద్యం, ఆర్థిక, సామాజిక, సంక్షేమం, రాజకీయ తదితర రంగాల్లో మహిళలకు ప్రథమ ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని అన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని బీఆర్ఎస్ ఎంతోకాలంగా పార్లమెంట్ లో పోరాడుతుందని నామ గుర్తు చేశారు. కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్, ఒంటరి మహిళల పింఛన్, వితంతు పింఛన్, బీడీ కార్మికుల పింఛన్, ఆరోగ్య లక్ష్మీ, కేసీఆర్ కిట్లు, అమ్మ ఒడి, న్యూట్రిషన్ కిట్లు,ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు మహిళల పేరిట అమలు చేస్తున్నారని అన్నారు. శిశువు నుంచి వృద్ధురాలి దాకా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందన్నారు. 9 ఏళ్ల కేసీఆర్ పాలనలో అన్నింటా ఆడ బిడ్డలకే అధిక ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో దాదాపు రూ.1300 కోట్ల మేర పంపిణీకి చర్యలు తీసుకున్నారని అన్నారు.నేడు కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా అన్ని అంశాల్లో తెలంగాణ మహిళలు ప్రపంచ దేశాలతో పోటీ పడుతున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మహిళలకు మరింత గౌరవం పెరిగిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా మహిళల కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని నామ పేర్కొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆడ బిడ్డలకు కానుకగా వడ్డీ లేని రుణాలను అందజేస్తుందన్నారు. ఇందుకోసం రూ.750 కోట్లను విడుదల చేయడం సీఎంకు మహిళల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. ఈ పథకం వల్ల 4,31,025 మహిళా సంఘాలకు సంబంధించి 46,10,504 మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందన్నారు. కేసీఆర్ పాలనలో మహిళలు, మహిళా సంఘాలు స్వయం సమృద్ధిని సాధిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అందులో భాగంగానే తాజాగా 'ఆరోగ్య మహిళ ' అనే సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈనెల 8న ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తుందన్నారు. ఏడాదిలో 4 లక్షల మంది గర్భిణీలకు ప్రయోజనం చేకూరేలా కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను ఏప్రిల్ నుంచి పంపిణీ చేయనున్నారని చెప్పారు. ఏ పథకమైనా మహిళల పేరిటనే ప్రభుత్వం అందిస్తున్నదని నామ పేర్కొన్నారు.

### నేడు 100 మంది మహిళలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ : ఎంపీ నామ

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో 100 మంది మహిళలకు ప్రత్యేకించి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీ క్యాంప్ కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని వివిధ నియోజక వర్గాలకు చెందిన మహిళా లబ్దిదారులకు ఈ చెక్కులు అందించడం జరుగుతుందని పేర్కొంది. మహిళా లబ్దిదారులంతా సకాలంలో కార్యక్రమానికి హాజరై చెక్కులు స్వీకరించాలని క్యాంప్ ఆఫీసు కోరింది.

# మహిళల అభివృద్దే దేశాభివృద్ధి

**– మేయర్ పునుకొల్లు నీరజ, పీడీ విద్యాచందన**
**– టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవం**
**– విశిష్ట సేవలందించిన 15మంది మహిళా ప్రతినిధులకు ఘన సన్మానం**
**– మహిళలను గౌరవించుకోవడం మనదేశ సాంప్రదాయం**
**– టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు**

**ఖమ్మం, మార్చి 7 (మనం బ్యూరో) :** మహిళలు అన్ని రంగాలలో దూసుకుపోతూ తామెక్కడ తక్కువ కాదని అత్యధికంగా దేశాభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్నామని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ మేరుగు చందనలు అన్నారు. మంగళవారం టిటిడిసి భవనంలో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం సారధ్యంలో జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు అధ్యక్షతన ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ పునుకొల్లు నీరజ, డీఆర్డీఏ పీడీ విద్యా చందన మాట్లాడుతూ.. సమయపాలనతో క్రమశిక్షణ కలిగి నిరంతర అభ్యసన చేసే మహిళ ఉన్నత శిఖరాలను అధిరోహించునన్నారు. మొట్టమొదటిగా దేశంలో చదువులో సావిత్రిబాయిపూలే, త్యాగంలో రమాబాయి, పోరాటంలో ఝాన్సీ రాణి, చాకలి ఐలమ్మ, ప్రేమలో మదర్ థెరిస్సా ఇలా చెప్పుకుంటూ పోతే నాటి నుండి నేటి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వరకు మహిళలు దేశాభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తున్నారని అన్నారు. వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన 15 మంది మహిళా ప్రతినిధులకు శాలువలతో ఘన సన్మానం నిర్వహించారు. విద్యారంగం నుండి లావణ్య, శ్రీవిద్యా, హైమావతి, అడ్వకేట్ రంగం నుండి అరుణ చౌహాన్, టైలరింగ్ రంగం నుండి విష్ణుప్రియ, దుర్గాభవాని, వైద్య రంగం నుండి లిఖిత చౌదరి, మహిళ మండలి నుండి టి.పద్మ , రియల్ ఎస్టేట్ వ్యాపార రంగం నుండి ఎండీ గౌసియా, వైస్ ప్రిన్సిపాల్ ఎస్కే షాహిన్ సన్మానం పొందినవారిలో ఉన్నారు. మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి మేయర్ పునుకొల్లు నీరజ, పిడి విద్యాచందన లకు నిర్వాహకులు ఘన సన్మానం నిర్వహించారు. అనంతరం మహిళా దినోత్సవ నిర్వాహకులు టిపి టిఎఫ్ జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు మాట్లాడుతూ.. మహిళలను గౌరవించుకోవడం మనదేశ సంప్రదాయమన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండడం మహిళలకే సాధ్యమన్నారు. జిల్లా మహిళా మండలి అధ్యక్షురాలు టి పద్మావతి మాట్లాడుతూ.. క్రమశిక్షణతో మహిళలు సాధికారిత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ హైమావతి, వికాస్ స్కూల్ ప్రిన్సిపాల్ లావణ్య, తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీవిద్యా, 54వ కార్పొరేటర్ మోతారపు శ్రావణి, రియల్ ఎస్టేట్ ప్రతినిధి ఎండీ. గౌసియా, తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా సలహాదారు అక్షయ చౌహాన్ సింగ్, జిల్లా ప్రచార కార్యదర్శి ఎస్కే పక్రుద్దీన్, జిల్లా సభ్యులు యన్. వేణు, టు టౌన్ పట్టణ అధ్యక్షుడు పి నరసింహారావు, భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.




## ప్రజాజన చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయండి

**– సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పిలుపు**



**తిరుమలాయపాలెం, మార్చి 7 (మనం న్యూస్) :** తిరుమల పాలెం మండలం లో బిజెపి వ్యతిరేక ప్రజా చైతన్య బస్సు యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని ఈ నెల 17వ తారీఖున వరంగల్లో ప్రారంభమై 24వ తారీఖు ఉదయం 9 గంటలకు తిరుమలాయపాలెం మండల కేంద్రానికి చేరుకుంటుందని యొక్క యాత్ర ప్రారంభానికి సిపిఎం పార్టీ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పోతినేని సుదర్శన్ జూలకంటి రంగారెడ్డి ఎస్ వీరయ్య జి నాగయ్య గారు పాల్గొంటున్నారని ఈ యొక్క బస్సు యాత్రలో 24 వ తారీకు మండల కేంద్రం జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని యొక్క కార్యక్రమాన్ని కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరుతూ మండలంలో పిండిప్రోలు వెదుళ్ల చేరువు పాపాయిగూడెం మేడిదపల్లి సుబ్లేట్ హసనాబాద్ బచ్చోడు బంధం పల్లి గూడెం గ్రామాలలో ముఖ్య కార్యకర్తల గ్రూప్ మీటింగ్లో ఆయన పాల్గొన్నారు ఈ దేశంలో మతతత్వాన్ని రెచ్చగొట్టి ప్రజలందరూ ఐక్యంగా ఉండకుండా కుల మతాల మధ్యలో చిచ్చుపెట్టి ప్రజలను విడదీస్తుందని బిజెపి రాష్ట్రాలలో బిజెపి చర్యలను ఎండగడుతూ ప్రజలకు వివరించారు యొక్క కార్యక్రమాల లో సిపిఎం మండల నాయకుడు తుళ్లూరు నాగేశ్వరరావు నాగటి సురేష్ వేగినాటి వెంకట్రావు పుల్గాని వెంకట నరసయ్య రామనబోయిన రవి పద్మనాభల సుధాకర్ పప్పుల ఉపేందర్ బోర ఉపేంద్రరెడ్డి మాచర్ల రాజశేఖర్ బండారి సైదులు వీరన్న సన్నాయిల ఇంద్రసేన పల్లి రమేష్ బింగి రమేష్ గుండమల్ల ఉపేందర్ అంగిరేకుల నరసయ్య గోపోదు రవి చామకూరి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామయ్య సేవలో శ్రీ నృసింహ సేవావాహిని



**భద్రాచలం, మార్చి 7 (మనం న్యూస్) :** భద్రాద్రి రామయ్య పెళ్ళికొడుకు ఉత్సవం ,అంగరంగ వైభవం గా జరిగినది. రాష్ట్ర నలుమూలలు నుండి ఎంతో మంది భక్తులు గోటి తలంబ్రాలతో కాలినడకన భద్రాద్రి వస్తున్నారని తెలిసి వారికి సంస్థ ఆధ్వర్యంలో సేవలొందించాలనే ఉదేశ్యం తో సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కొరకు శ్రీ నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో ఉచితంగా ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం ,మంచినీరు,మజ్జిగ అందజేయడం జరిగినది.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని తలచి ప్రతి నిత్యం అనేక సేవాకార్యక్రమాలను సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే స్వామిని పెళ్ళికొడుకు గా ముస్తాబు కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చేటువంటి భక్తులకు సేవలను అందించాలనే ఉదేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు.ఈ కార్యక్రమం లో సంస్థ వ్యవస్థాపకులు కృష్ణ చైతన్య స్వామి సంస్థ సభ్యులు శ్రీధర్ స్వామి, సతీష్, ప్రభాకర్ సురేష్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు. ఇంత చక్కని సేవలను అందించిన శ్రీ నృసింహ సేవావాహిని బృందాన్ని పలువురు అభినందించారు.

## కాకతీయ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




**సత్తుపల్లి, మార్చి 7 (మనం న్యూస్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఈరోజు కాకతీయ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ కూసంపూడి మధుసూదన్ రావు, మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళా మణులు ప్రాధాన్యత వారికి గల హక్కులు ప్రాధాన్యతలను వివరించారు, విద్యార్థినిలు లక్ష్యాలను నెరవేర్చుకోవాలని వాటిని సాధించుటకై నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ సుజాత ,. ఎంపీపీ దొడ్డ హైమావతి , హాజరై వారి యొక్క అమూల్యమైన సందేశాన్ని విద్యార్థులను ఉద్దేశించి తెలియజేశారు, ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ముఖ్యఅతిథిలను కళాశాలలో పనిచేస్తున్న మహిళ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ఘనంగా సత్కరించి బహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ శ్రీ జి వీరారెడ్డి , డైరెక్టర్లు జి శ్రీనివాసరావు, శ్రీధర్, అధ్యాపక బృందం హాజరయ్యారు.

# జోరుగా హోలీ సంబరాలు



**తిరుమలాయపాలెం, మార్చి 7 (మనం న్యూస్) :**
కుల,మతాలకతీతంగా రంగులు పూసుకుంటూ హోళి చిన్నలు,పెద్దలు వరుసలేని కాముడంటూ పాటలు పాడుకుంటూ హోళి రంగులు పులుముకుంటూ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.కల్మషం లేని మనసుతో మస్కబారిన బతుకులకు కొత్త రంగులను జల్లుకుంటూ రంగోలి పండుగ జోరుగా నిర్వహించారు. తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాల్లో కాముని దహనం అనంతరం చిన్నారులు కోలాటాలు,చప్పట్లు కాముని పాటలతో హోళి సంబరాలు ఒకరిపై ఒకరు రంగులు పూసుకుంటూ హోళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.తెలంగాణలో చప్పట్ల పండుగగా కొలిచే హోళిని బాల,బాలికలుకోలాటాలు,చప్పట్ల ఆటలు పది దినాలు ఆడి కామధహానం జరిగిన మరుసటి రోజు హోలీ 'రంగుల పండగ' జరుపుకుంటారు. తెలుగు నెలల్లో చివరిది ఫాల్గుణ మాసం. హోలీ పర్వదినం ప్రతి సంవత్సరం ఫాల్గుణ పౌర్ణమి రోజున జరుపుకుంటారు. చతుర్దశి నాడు కాముని దహనం జరిపి మరుసటిరోజు పాల్గుణ పౌర్ణమి రోజు హోలీ పండుగను జరుపుకుంటారు. భారతదేశంలోనే కాకుండా నేపాల్, బంగ్లాదేశ్ దేశాల్లో కూడా వైభవంగా జరుపుకుంటారు. వసంత కాలంలో వచ్చే పండుగ కాబట్టి పూర్వం ఈ పండుగను 'వసంతోత్సవం' పేరిట జరుపుకునేవారు. దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగల్లో ఇదీ ఒకటి. ఈ పండుగ సత్య యుగం నుంచి జరుపుకుంటున్నట్లు హిందూ పురాణాలు తెలుపుతున్నాయి. హోలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనది అని అర్థం. పురాణాల్లో హోళికి చరిత్ర వుంది.హిరణ్య కశ్యపుని సోదరి హోలిక ప్రహ్లాదుని చంపబోయి తాను దహనమవుతుంది. ఆ రాక్షసి చనిపోయిన రోజును పురస్కరించుకుని హోలీ పండుగను నిర్వహిస్తారని కొందరంటారు. ఇంకొందరు ఫాల్గుణ పౌర్ణమి నాడు కాముని పున్నమి పేరిట సంబరాలు జరుపుకుంటారు. సతీవియోగంతో విరాగిలో మారిన పరమేశ్వరుడికి హిమవంతుని కుమార్తెగా జన్మించిన పార్వతితో వివాహం జరిపించాలని దేవతలు నిర్ణయించారు. దీంతో పార్వతీదేవిపై పరమశివుడి దృష్టి నిలిచేలా చేయమని మన్మథుని సాయం తీసుకున్నారు. మన్మథుడు శివుడిపైకి పూల బాణాన్ని ప్రయోగించి, తపోభంగం కలిగించాడు. తపో భంగంతో తీవ్ర ఆగ్రహావేశాలకు లోనైన శివుడు మూడో కన్ను తెరిచి మన్మథున్ని భస్మం చేస్తాడు. అలా కోరికలు దహింపజేసిన రోజు కావడం వల్ల ఆ రోజు కామదహనం పేరుతో మన్మథుడి (కాముడు)బొమ్మను గడ్డితో చేసి తగులబెడతారు. శాస్త్రీయ కారణాల దృష్ట్యా చెప్పుకుంటే వసంత కాలంలో వాతావరణం చలి నుంచి వేడికి మారుతుంది. దీనివల్ల వైరల్ జ్వరం, జలుబు లాంటి వ్యాధులు ప్రబలుతాయి. కాబట్టి కొన్ని ఔషధ మొక్కల నుంచి తయారు చేసిన సహజమైన రంగులు కలిపిన, నీటిని చల్లుకోవడం వల్ల ఈ వ్యాధుల వ్యాప్తి తగ్గుతుందనేది ఒక వాదన. కుంకుమ, పసుపు, బిల్వాలను ఉపయోగించి ఆయుర్వేద వైద్యులు ఔషధ వనమూలికలను తయారు చేస్తారు. తడి రంగుల కోసం, మోదుగ పువ్వుల్ని రాత్రంతా మరిగించి అవి పసుపు రంగులోకి మారేంత వరకు ఉంచుతారు, అది ఔషధ లక్షణాలు కలిగి ఉంటుంది. అందుకని సహజమైన రంగు పొడులను చల్లుకోవడం వల్ల ఔషధముగా పనిచేస్తుందని అర్థం చెప్పుకోవచ్చు.

## రహదారిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి..

**– పంట పొలాలకు వెళ్ళడానికి ఇబ్బంది పడుకున్న 300మంది రైతులు**

**– న్యాయం చేయాలని తహసీల్దార్‌కు వినతి**



**కొణిజర్ల, మార్చి 7 (మనం న్యూస్) :**
కొనిజర్ల మండలం తుమ్మలపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 70, 71 లో గత 150 సంవత్సరాల నుండి, 300 మంది రైతులు డొంక రోడ్లు ఏర్పాటు చేసుకొని వారి వారి పంట పొలాలకు వెళుతున్నారు. ఈ యొక్క రైతులు అందరికి 25 సంవత్సరాల క్రితం ఉపాధి హామీ పథకం కింద మట్టి తోలించుకొని దారిని ఏర్పాటు చేసుకున్నారు .కానీ గత ఆరు నెలల క్రితం ఓ రైతు ఏకంగా పంట పొలాలకు వెళ్లే రహదారిని ఆక్రమించి చుట్టూ బౌండరి రాళ్లు పతి భూమి నాదని రైతులను పంట పొలాలకు వెళ్ళనివ్వకుండ రైతులని అడ్డుకుంటూ రైతులుకు దారి ఆక్రమించిన వారికి ఏ సంబంధం లేకపోయినా, ఆ దారి తనదని అడ్డుకొని ఆ రోడ్డుకు అడ్డంగా ఫెన్సింగ్ రాళ్లు బాతించి రైతులకు ఇబ్బంది కలిగించుతున్నాడు. గత 25 సంవత్సరాల క్రితం ఈ గుండ్ల కృష్ణయ్య ఉపాధి హామీ పథకంలో మట్టిని తోలించటం లో ముందు ఉండి దారిని ఏర్పాటు చేయడం జరిగింది. కానీ కొంతమంది నాయకులు చెప్పిన మాటలు విని 300 మంది రైతులకు ఇబ్బంది కలిగించే విధంగా దారికి అడ్డుగా ఫెన్సింగ్ రాళ్లు బాతి రైతులను నానా విధాలుగా ఇబ్బందులు పెడుతున్నారని వాపోతున్నారు . గత సంవత్సరంలో రైతులు అందరు కలిసి రెండు లక్షల రూపాయలను వెచ్చించి ,అదే దారికి మట్టిని తొలగించడం జరిగింది. దీనికి కూడా ఆక్రమించిన రైతు స్వయంగా తానే దగ్గరుండి ఈ మట్టిని తోలించటం జరిగింది. 300 మంది రైతులను ఈ విధంగా ఇబ్బంది పడటం ఎంతవరకు సమంజసమని వాపోయారు. ఈ విషయంలో కొణిజర్ల తాసిల్దార్ కి రైతులందరూ వెళ్లి ఒక వినతి పత్రం అందించారు, దానికి స్పందించిన తాసిల్దార్ సర్వేర్ ని పంపించి సర్వే నిర్వహిస్తామని తెలిపారు. కావున అధికారులు వెంటనే స్పందించి ఆక్రమించిన వారిపై తగు చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

# సిపిఐ రాష్ట్ర నేత రావులపల్లి రాంప్రసాద్‌పై మావోయిస్టు పార్టీ విమర్శన ఖండిస్తున్నాం

**– 35 ఏళ్ల రాజకీయ జీవితంలోఏనాడు సెంటు భూమి ఆక్రమణ కూడా పాల్పడలేదు..**

**– ఏజెన్సీలో వందలాది ఎకరాలు గిరిజనుల సాగులో ఉన్నాయంటే ఆనాడు సిపిఐ ఆధ్వర్యంలో చేసిన భూ పోరాటాలే నిదర్శనం..**

**– భద్రాద్రి ఏజెన్సీలో గిరిజన. గిరినేతర సమస్యల పరిష్కారం కొరకు సీపీఐ**

**భద్రాచలం, మార్చి 7 (మనం న్యూస్) :**
భద్రాచలం పట్టణంలో భూ ఆక్రమణలకు పాల్పడుతున్నట్టు సిపిఐ రాష్ట్ర నేత రావులపల్లి రాంప్రసాద్ పై మావోయిస్టు పార్టీ నాయకులు విమర్శ చేయడం సరైన పద్ధతి కాదని. భద్రాచలం నియోజకవర్గం లో 35 ఏళ్ల రాంప్రసాద్ రాజకీయ జీవితంలో ఏనాడు సెంటు భూమి కూడా ఆక్రమణకు పాల్పలేదని మావోయిస్టు పార్టీ నాయకులు వాస్తవాలు అధ్యయనం చేసి ప్రకటనలు ఇవ్వాలని సిపిఐ భద్రాచలం పట్టణ సమితి కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్ అన్నారు.భద్రాచలం పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాల పోరాటం చేసి సుమారు నాలుగు ఐదు కాలనీలు నిర్మించిన గొప్ప చరిత్ర భద్రాద్రి పట్టణంలో సిపిఐ ఉందని భద్రాచలం పట్టణంలో జరిగిన ప్రతి ఇళ్ల స్థలాల పోరాటంలో రాంప్రసాద్ చేసిన పోరాటం గొప్పదని ఏనాడు కూడా ఒక్క సెంటు భూమి కూడా పార్టీ పేరు మీద తీసుకోలేదని అన్నారు.భద్రాచలం పట్టణ శివారులో గిరిజన సంఘాల పేరుతో పట్టా భూములలో వందలాది మంది గిరిజన ప్రజలు భూ పోరాటం నిర్వహిస్తే ఆ భూమి గళ్ళ యజమానులు హైకోర్టును ఆశ్రయిస్తే హైకోర్టు ఇచ్చినటువంటి ఆర్డర్ ప్రకారం ప్రభుత్వం అధికార యంత్రాంగం అట్టి గుడిసెలు తొలగిస్తే దానికి సిపిఐ రాంప్రసాద్ కి మధ్య సంబంధం ఏమిటి అన్నారు. భద్రాచలం నియోజకవర్గం లో వందలాది ఇండ్ల స్థలాల పోరాటం వందలాది సాగు భూమి పోరాటం నడిపిన చరిత్ర సిపిఐ పార్టీ ఉందని ఏనాడు కూడా పట్టా భూముల్లో పోరాటం చేయలేదని ప్రభుత్వ భూముల్లో పోరాటం చేసి ప్రభుత్వాల మెడలొంచి ప్రజలకు పంపిణీ చేసిన చరిత్ర సిపిఐ కి ఉందని అన్నారు. అదేవిధంగా వాసిరెడ్డి దుర్గయ్య భూ ఆక్రమణకు రాంప్రసాద్ పాల్పడి పట్టా చేసుకున్నట్లు ఆరోపిస్తున్న మావోయిస్టు పార్టీ నాయకులు వాస్తవాలు తెలుసుకొని ఆరోపించాలని అన్నారు. రావులపల్లి రాంప్రసాద్ రాజకీయాల్లోకి వచ్చిన అప్పటినుంచి ఈరోజు వరకు ఆయనకు ఉన్న ఆస్తులపై మావోయిస్టు పార్టీ విచారణ జరిపి వారి తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన పది ఎకరాల వ్యవసాయ



భూమి తప్ప మిగతాది ఏదైనా భూమి ఉన్నట్లు మావోయిస్టు పార్టీ నాయకులు నిరూపిస్తే ప్రజలకు పంచడానికి సిపిఐ సిద్ధంగా ఉందని అన్నారు.ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో సీపీఐ పట్టణ నాయకులు బల్ల సాయికుమార్ .మారెడ్డి శివాజీ .లంకపల్లి విశ్వనాథ్. హిమాం కాసిం బత్తుల నరసింహులు . మా రెడ్డి గణేష్ కొలిపాక శివ తదితరులు ఉన్నారు

## పల్లె పల్లెలలో రంగుల మయం

**– అంబరాన్నంటిన హోలీ సంబరాలు**



**ఆళ్లపల్లి, మార్చి 7 (మనం న్యూస్) :**
మండల వ్యాప్తంగా రంగుల పండుగ హోలీ సంబరాలు అంబరాన్ని అంటే విధంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, యువతి యువకులు, పిల్లలు, పెద్దలు సహజసిద్ధమైన రంగులు ఒకరికి ఒకరు పుసుకుంటూ వీధి వీధులలో ఆనందంగా పండుగ సంబరాలను జరుపుకున్నారు, పోలీస్ స్టేషన్లో ఎస్సై అరుణ్ కుమార్ సిబ్బందితో ఆనందోత్సవాలనడుమ హోలీ సంబరాలు జరుపుకున్నారు.

## భూ అక్రమాలకు నాకు ఎటువంటి సంబంధం లేదు..

**– 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయాల్లో ఎటువంటి అన్యాయాలకు అక్రమాలకు పాల్పడలేదు..**

**– మావోయిస్టు పార్టీ నాయకులు నామీద విమర్శ చేయడంలో పునరాలోచించాలి..**

**– తెలుగుదేశం పార్టీ ప్రారంభం నుంచి ప్రజల కోసమే నిస్వార్థంగా సేవ చేశాను..**

**– కొడాలి శ్రీనివాసన్**



**భద్రాచలం, మార్చి 7 (మనం న్యూస్) :**
భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు నాయకులు నా మీద చేస్తున్న ఆరోపణలు ఖండిస్తున్నాను భద్రాచలం పట్టణంలో ఐటీడీఏ రోడ్లో ఉన్న చెరువు అక్రమాలకు కొడాలి శ్రీనివాసన్ పాత్ర ఉందని మావోయిస్టు పార్టీ నాయకులు ఆరోపించడం సరైన పద్ధతి కాదని మావోయిస్టులు మరోసారి పునరాలోచించుకోవాలని కొనాలి శ్రీనివాస్ అన్నారు.తెలుగుదేశం పార్టీ ప్రారంభించి అంచెలంచెలుగా పార్టీ కోసం ఏజెన్సీలోని పేద ప్రజల సమస్యల పరిష్కారం కొరకు నిస్వార్థంగా సేవ చేశానని 45 ఏళ్ల తెలుగుదేశం పార్టీ రాజకీయాల్లో ఏనాడు కూడా అన్యాయాలకు అక్రమాలకు పాల్పడలేదని ,పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఎటువంటి అక్రమాలకు పాల్పడకుండా పార్టీ కార్యక్రమాలతో పాటు న్యాయవాదిగా జీవనం సాగిస్తూ అనేకమంది పేద ప్రజలకు న్యాయ సహాయం ఉచితంగా చేశారని నా మీద ఇటువంటి ఆరోపణలు చేయటం బాధ కలిగించాయని కొడాలి శ్రీనివాసన్ అన్నారు.. అక్రమాలను ఎప్పుడు ప్రోత్సాహం కూడా చేయలేదని ఇటువంటి ఆరోపణలపై విచారణకు సిద్ధంగా ఉన్నానని అన్నారు

## చిన్నారుల హోలీ పండుగ కేరింతలు..



**దుమ్ముగూడెం, మార్చి 7 (మనం న్యూస్) :**
లక్ష్మీ నగరం గ్రామంలో మేము తక్కువ ఏమి కాదన్నట్టుగా చిన్నారులు హోలీ పండుగ వేడుకలు ఘనంగా చేసుకున్నారు. తెల్లవారుజామున లేచి భోగి పూలు తెచ్చి వాటిని ఇంటి పెద్దల సహాయంతో రసాయని రంగుగా మార్చి వాటర్ బాటిళ్లలో నింపుకొని హోలీ పండుగ సంబరాలు చేసుకోవడం జరిగింది.

## ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ ఎగ్జామ్స్‌లో అర్హత సాధించిన గాయత్రి కోచింగ్ సెంటర్ విద్యార్థులు



**కల్లూరు టౌన్, మార్చి 7 (మనం న్యూస్):**
ఇటీవల జరిగిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ ఎగ్జామ్స్ జనవరి 2023 నందు కల్లూరు పట్టణ పరిధిలో ఉన్న గాయత్రి కోచింగ్ సెంటర్ నందు చదివిన విద్యార్థులు 10 మంది హాజరు కాగా అందులో 6 మంది కౌన్సిలింగ్ నకు అర్హత సాధించారు. కత్తి హేమంత్,వాయుపుత్ర రెడ్డి, ప్రేమ్ కుమార్,లితిక,మనోహర్,యంగాల.ఆసియన్ యూదాంతిక్ లు ఉన్నారు.ఇట్టి విజయానికి కారణమైన గాయత్రి కోచింగ్ సెంటర్ యజమాని జి ఈశ్వర్ రావు ను విద్యార్థుల తల్లి దండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# పంటలు చేతికందే వరకు సాగర్ జలాలు

**– మంత్రి సహకారంతో అమలు చేస్తాం**
**– సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య**



**కల్లూరు, మార్చి 7 (మనం న్యూస్) :** మండల పరిధిలో చెన్నూరు గ్రామపంచాయతీ నందు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు గృహంలో జరిగిన దైవ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. అనంతరం బిఆర్ఎస్ మండల పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సాగు జలాలపై ఎదుర్కొంటున్న సమస్యలను రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. సాగర్ ఆయకట్టు రైతులు నీటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని వివరించారు. రైతు సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు వేసుకున్న పంటలో ఏ ఒక్కఎకరం కూడా ఎండిపోకూడదని అధికారులకు సూచించి నీళ్లను విడుదల చేస్తుందని తెలిపారు. కేవలం అధికారుల నిర్లక్ష్యం నిర్వహణ లోపంతోనే రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారాబంది పద్ధతే ఒక లోపభూయిష్టమని, పది రోజులు విడుదల చేసిన నీరు కింది స్థాయికి చేరేసరికి ఆరు రోజులు మాత్రమే రైతులకు నీరు అందుతుందని తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల రావలసిన 1300 క్యూసెక్కుల నీరు కేవలం ఎనిమిది వందల క్యూసెక్కులు మాత్రమే అందుతుందని అన్నారు. దీంతో స్థానికంగా ఉన్న చెరువులు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పంట పొలాలకు నీరు అందించడంతో ప్రస్తుతం తగినంత నీళ్ల లేక చెరువులు కూడా ఎండిపోతున్నాయని తెలిపారు. అధికారులతో చర్చించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంత్రితో మాట్లాడతానని తెలిపారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.,రైతులను అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద స్పోర్ట్స్ విద్యార్థినికి ఆర్థిక చేయూత అందించిన చలవాది ప్రకాష్



**పాల్వంచ టౌన్, మార్చి 7 (మనం న్యూస్) :** కొత్తగూడెం వాస్తవ్యురాలు మాలోత్ ఇందు, తండ్రి మాలోత్ రాము,ఇంటర్ సెకండియర్ చదువుతూ మొన్న ఈ మధ్య జరిగిన రన్నింగ్ పోటీలలో రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించి ఇప్పుడు జాతీయస్థాయిలో పోటీపడే అందుకు ఎంపిక అయ్యారు కానీ తండ్రి ఆటో సంపాదన కుటుంబ అవసరాలకి అంతంతమాత్రంగానే సరిపోతున్నాయి.రాష్ట్రం దాటి వేరే రాష్ట్రంలో మూడు రోజులు పాటు జరిగే జాతీయస్థాయిలో పోటీలకు హాజరు కావడానికి ఆర్థికంగా ఆమెకి ఇబ్బందిగా ఉంది వారు జాతీయస్థాయిలో పాల్గొనడానికి ఆర్థికంగా ఆదుకోవాలని పాల్వంచ వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ ను సంప్రదించడంతో వారి ప్రతిభను గుర్తించి తక్షణం ఐదు వేల రూపాయలు సహాయం అందించారు ఈ సందర్భంగా వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ మాట్లాడుతూ ఇంత చిన్న వయసులో ఆటలలో నైపుణ్యం సంపాదించిన ఇందుని మెచ్చుకొని భవిష్యత్తులో మీకు ఎలాంటి అవసరం ఉన్నా కూడా నన్ను సంప్రదించాలని కోరారు అలానే మనదేశంలో క్రీడా నైపుణ్యానికి కొదవలేదు కానీ ఆర్థిక వనరులు వారిని వెనుక పడేస్తున్నాయి అని అన్నారు.ఈ సందర్భంగా మాలోత్ ఇందూ,తండ్రి మాలోత్ రాము,కోచ్ నరేష్,ఇందు విషయంలో తీసుకునే శ్రద్ధను కొనియాడారు,ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ కొత్తగూడెం భద్రాద్రి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ చలవాది రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ శాంతి కొరకు శ్రీకృష్ణుని కళ్యాణం జరపటం అభినందనీయం

**– డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్**

**తల్లాడ, మార్చి 7 (మనం న్యూస్):** శ్రీకృష్ణ పరమాత్ముని ద్వారా భగవద్గీత సృష్టించబడిందని, జగత్ కళ్యాణం కొరకు మహాభారత యుద్ధం జరిపించారని, మనం చేసుకున్న కర్మల ఫలితంగా మన జనన మరణాలు నిర్ణయించబడతాయని లోకానికి చాటి చెప్పిన మహా పురుషుని కళ్యాణం ప్రపంచ శాంతికి దోహదపడుతుందని డిసిసిబి డాక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. పౌర్ణమి సందర్భంగా తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో చెన్ను భాస్కర్,కళావతి దంపతులచే శ్రీకృష్ణుని కళ్యాణం మరియు తల్లాడ మండలం నారాయణపురం గ్రామంలో మండపంలో శ్రీకృష్ణుని కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వయంగా తోరణాలతోమండపం అలంకరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ యాదవ కుల ఆరాధ్య దైవమైన శ్రీకృష్ణ పరమాత్ముడు యొక్క కళ్యాణం ప్రతి సంవత్సరం ఇదే రోజున ఆనవాయితీగా జరుపుకోవడం అభినందనీయమని, ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కర్నీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు వాగదాని రామకృష్ణ యాదవ్ చిర్ర లింగయ్య పెద్ద మింగిరాజు పూల వెంకన్న బాల యేసు,శివకృష్ణ, గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత ఉపసర్పంచ్ గోవిందు, భాగ్యమ్మ పంపాద్రి, గోవిందు బుజ్జి, కోసూరి సురేష్, గోపయ్య, తల్లాడ మండల యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన మల్లు నందిని విక్రమార్క



**మధిర టౌన్, మార్చి 7 (మనం న్యూస్):** మధిర పట్టణంలోని శ్రీకృష్ణుని దేవాలయం గీతా మందిర్లో మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క పాల్గొని ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కృష్ణుడి కళ్యాణం సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు బహూకరించారు మరియు ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహించారు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాలతో జీవితాలు గడపాలని ఆ దేవుని ప్రార్థించారు. దేవాలయ కమిటీ చైర్మన్ కర్లపూడి వాసు మరియు ఆలయ పూజారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురంశెట్టి కిషోర్, మధిర మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కోన సుచరిత, సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, కాంగ్రెస్ నాయకుల ఆది మూలం శ్రీనివాసరావు మొదలగువారు పాల్గొన్నారు.

# సీపీఎం నియోజకవర్గ కో కన్వీనర్‌గా కారం పుల్లయ్య ఎన్నిక..

**దుమ్ముగూడెం, మార్చి 7 (మనం న్యూస్) :** సిపిఎం భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ కో కన్వీనర్ గా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య ఎన్నికయ్యారు. పార్టీ జిల్లా ప్లీనం లో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కారం పుల్లయ్యను కో కన్వీనర్ గా ప్రకటించారు. ప్రస్తుతం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ గా రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మచ్చా వెంకటేశ్వర్లకు తోడుగా పార్టీ కార్యక్రమాలను మరింత వేగంగా అన్ని గ్రామాల్లోకి తీసుకెళ్లడం కోసం కారం పుల్లయ్యను కోకన్వీనర్ గా నిర్ణయించింది. పార్టీ జిల్లా ప్లీనం సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మీడియా బాబురావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, నూడి కృష్ణారెడ్డి ,పార్టీ సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ,ములుగు జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి ,పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏజే రమేష్, కొక్కెరపాటి పుల్లయ్య, కే బ్రహ్మచారి, ఎంబి నర్సారెడ్డి , గద్దం స్వామిలను ప్రకటించారు.

# సీనియర్ జర్నలిస్ట్ రాజేశ్వరరావు మృతి పట్ల మంత్రి పువ్వాడ సంతాపం

**ఖమ్మం, మార్చి 7 (మనం బ్యూరో) :** ప్రముఖ సీనియర్ జర్నలిస్టు, హెచ్. ఎం. టి. వి. సలహాదారులు సిహెచ్ రాజేశ్వర రావు మృతి పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. రిపోర్టింగ్ లో తనకంటూ ప్రత్యేకతను చాటుకున్న ఆయన, ఇన్వెస్టిగేటివ్ జర్నలిజంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. వివిధ హోదాల్లో పని చేసినప్పటికీ, అందరితో స్నేహపూర్వకంగా మెదిలేవారని మంత్రి గుర్తు చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

# మొల్ల విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలి

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 7 (మనం న్యూస్) :** ఈ నెల 13న తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ విగ్రహ విష్కరణను విజయవంతం చేయాలనీ సంస్థాన్ నారాయణపురం కుమ్మరి సంఘం అధ్యక్షులు చిలువేరు అంజయ్య పిలుపునిచ్చారు.మంగళవారం మొల్ల విగ్రహ ప్రారంభ కరపత్రమును కుమ్మరి సంఘ సభ్యులతో కలిసి మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంస్కృతంలోని రామాయణమును తెలుగులోకి అనువదించి మనకు అందించిన మొల్లను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతేకాకుండా కుమ్మరి కులానికి చెందిన మొల్ల విగ్రహాన్ని నారాయణపురం కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి కవితాభిమానులు, కుమ్మరి కులస్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం ప్రధాన కార్యదర్శి చిలువేరు సంజీవ, ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి గాలయ్య, కోశాధికారి చిలువేరు లారి బిక్షం, గౌరవ సలహాదారులు చిలువేరు అంజయ్య, చిలువేరు బిక్షం, చిలువేరు వీరేశం,చిలువేరు శంకర్, వెంకటేష్, కృష్ణ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

**– బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు**

**బ్రహ్మానందరెడ్డికి కాలనీవాసుల వినతి**

**నాగార్జునసాగర్, మార్చి 7 (మనం న్యూస్) :** నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో నెంబర్ వార్డులో మున్సిపాలిటీ కార్యాలయం ఎదురుగా ఉన్న నిమ్మల రాములు విగ్రహం నుండి జెల్లా విజయ్ కుమార్ ఇంటి వరకు సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానంద రెడ్డికి వినతి పత్రాన్ని కాలనీవాసులు సమర్పించారు. మంగళవారం ఉదయం హోలీ సందర్భంగా కర్ణ బ్రహ్మానందరెడ్డి నివాసానికి వెళ్లి హోలీ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం మా బస్తీ లో సిసి రోడ్లు నిర్మించాలని కోరారు. గత 64 సంవత్సరాలుగా ప్రధాన రోడ్డు పక్కన 250 మీటర్ల దూరం ఉన్న మా బస్తీలో సుమారు 45 కు పైగా ఇండ్లు ఉన్నాయని గత 64 సంవత్సరాలుగా దుర్భరమైన మట్టి రోడ్డుమీద రాకపోకలు సాగిస్తూ జీవిస్తున్నా మనీ వారికి వివరించారు. మట్టి రోడ్డు మీద బండ్ల మీద ప్రయాణించేటప్పుడు బండ్లు స్లిప్ అయ్యి పడిపోయి కాళ్లు, చేతులు విరిగిపోయి సుమారు 10 మందికి పైగా అంగవైకల్యం బారిన పడ్డారని, ప్రతిరోజు తమ పిల్లలు స్కూలుకు ఈ దారి గుండా వెళ్లాలంటే తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నామని వివరించారు. దీనికి స్పందించిన బ్రహ్మానంద రెడ్డి సమస్యను సాధ్యమైనంత త్వరలో ఎమ్మెల్యే భగత్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి మీ తరపున మాట్లాడి సమస్యకు పరిష్కార మార్గంగా మీ కల నెరవేరే విధంగా సీసీ రోడ్డు వేసే విధంగా నా .శాయశక్తుల కృషి చేస్తానని కాలనీవాసులకు ఆయన హామీ ఇచ్చారు. సాధ్యమైనంత త్వరలోనే మీ సమస్య తీరుతుందని అది బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వీరయ్య, సూర్యనారాయణ రెడ్డి, జెల్లా విజయ్ కుమార్, డి, శ్రీనివాసరెడ్డి, జార్జి, సైదిరెడ్డి, శ్రీను, స్వామి నాయక్, అప్పారావు, తదితరులు వినతి పత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.

# మహిళలు మహారాణులు...

## – మండల రాజకీయాల్లో రాణిస్తున్న మహిళలు....
## – మగవారికి ధీటుగా అన్ని రంగాల్లో ముందంజ..





**కరకగూడెం, మార్చి 7 (మనం న్యూస్):** తల్లిగా అక్కగా నానమ్మగా అమ్మమ్మగా పతి దానిలో ఒదిగిపోయి ప్రపంచాన్ని తమ చేతుల మీద మోస్తూ రూపాయి తీసుకొని ఏకైక రూపం మహిళా మణులు. మహిళను భూదేవిగా కొలుస్తూ భూదేవికున్న ఓర్పు సహనం కలిగిన మహిళలు దేనిలో తక్కువకావమని నిరూపిస్తూ అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మనం మహిళా లోకానికి శుభాకాంక్షలు తెలుపుతూ మండల మహిళా ప్రతినిధులపై ప్రత్యేక కథనం.. కరకగూడెం మండల వ్యాప్తంగా 16 పంచాయితీలు ఉండగా, 8 పంచాయితీలలో మహిళా సర్పంచులుగా, ఇద్దరు ఎంపీటీసీలుగా, ఒకరు ఎంపీపీగా, విధి నిర్వహణలో తమకంటూ ప్రత్యేక స్థానం సంపాదించారు. కర్కాగూడెం మండల ఎంపీపీగా రేగా కాళిక మండల అభివృద్ధి పదంలో నడిపిస్తూ అధికారులను సర్పంచులను కార్యదర్శులను సమన్వయపరుస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో ముందుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని రాజకీయంగా ఆర్థికంగా సమానత్వం సాధించి గ్రామాల అభివృద్ధిలో ముందుంటామని మహిళలు ఎందులో తక్కువ కాదని ఆమె అన్నారు. 16 పంచాయతీలకు గాను 8 పంచాయతీలలో మహిళా మణులు పరిపాలన సాగించడం కొత్త చరిత్ర మండలం ఏర్పడ్డ తర్వాత కన్నాయిగూడెం సర్పంచ్ గా భూక్య భాగ్యలక్ష్మి, సమత్ బట్టుపల్లి పంచాయతీ సర్పంచ్ గా పోలబోయిన శ్రీవాణి, గొట్టం వారి గుంపు పంచాయతీ సర్పంచ్ గా అరేం సాంబ, వెంకటాపురం పంచాయతీ సర్పంచ్ గా పోలబోయిన పాపమ్మ, పద్మాపురం సర్పంచ్ గా తాటి సావిత్రి, సోఫాల గ్రామపంచాయతీ సర్పంచ్ గా జువాజీ రాధ, తుమ్మలగూడెం సర్పంచ్ గా తోలం రజిని, కొత్తగూడెం పంచాయతీ సర్పంచ్ గా గొగ్గలి నాగమణి, పంచాయతీల అభివృద్ధిలో దూసుకు వెళ్తున్నారు ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకాన్ని ప్రజలకు చేరవేస్తూ గ్రామ అభివృద్ధిలో మకుటం లేని మహారాణులుగా చలామణి అవుతున్నారు. పంచాయతీలలో డంపింగ్ యార్డ్, స్మశాన వాటికలు, పకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు, అనేక కార్యక్రమాలు తమ పదవి కాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చామని వారు గర్వంగా చెబుతున్నారు. పంచాయతీలలో డబ్బులు లేకపోయినా తమ సిబ్బందితో కలిసి గ్రామాలను అందంగా తీర్చిదిద్దుతున్నారు. మహిళలు మహారాణులు అనే పదానికి అర్థం చెబుతూ అన్ని రంగాలలో దూసుకెళ్తున్న మహిళలకు ప్రపంచ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతుంది మనం తెలుగు దినపత్రిక.

## ఆరోగ్య మహిళ కార్యక్రమానికి బోనకల్ ఆసుపత్రి ఎంపిక

### – నేడు ప్రారంభానికి భట్టి, లింగాల రాక
### – గ్రామీణ మహిళలకు పలు రకాల ఉచిత పరీక్షలు : డాక్టర్ స్రవంతి

**బోనకల్, మార్చి 7 (మనం న్యూస్) :** రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా మార్చటానికి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మరో గొప్ప కార్యక్రమం ఆరోగ్య మహిళను ప్రపంచ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రారంభించనున్నది. గ్రామాలలో నివసించే మహిళలు,నిరుపేద కార్మిక మహిళలు తమ ఆరోగ్య సంబంధిత సమస్యలను ఎవరికీ చెప్పుకోలేక అనారోగ్యంతోనే బాధపడుతూ ఉంటారు.ఇటువంటి అనేక మందికి ఉద్దేశించినదే ఆరోగ్య మహిళ కార్యక్రమం.తెలంగాణ రాష్ట్రంలోని మొదటి దశలో 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మంత్రి హరీష్ రావు ప్రారంభించనుండగా,మధిర నియోజకవర్గం నుంచి బోనకల్ ప్రభుత్వ ఆసుపత్రి ఎంపిక అవ్వగా నేడు10.30నీ లకు ఆరోగ్య మహిళాను మధిర శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు చేతుల మీదుగా ప్రారంభం కానున్నది.ప్రతీ మంగళవారం ప్రాథమిక వైద్య కేంద్రాల్లో మహిళలకు ప్రత్యేకంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అక్కడికక్కడే తగు మందులు ఇవ్వడంతోపాటు అవసరమైన వారిని రెఫరల్ దవాఖానలకు పంపనున్నట్లు ప్రభుత్వా వైద్యురాలు వి స్రవంతి తెలిపారు.ఆరోగ్య మహిళలో భాగంగా రాష్ట్రంలోని 33 జిల్లాల్లో అన్ని వయస్సుల మహిళలకు 57 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారు. వీటిని ప్రధానంగా ఎనిమిది ప్యాకేజీలుగా విభజించారు. వీటిలో డయాగ్నస్టిక్స్, క్యాన్సర్ స్క్రీనింగ్, సరైన ఆహారం లేకుండా వచ్చే సమస్యలు, మూత్ర సంబంధిత సమస్యలు, మెనోపాజ్, కుటుంబ నియంత్రణ, సంతానలేమి, రుతుక్రమం సమస్యలు, సుఖవ్యాధులు, తక్కువ బరువు వంటి పలు రకాల రుగ్మతలపై ఆరోగ్య పరీక్షలను జరుపుతారు.దీని కోసం 20 పాథలాజికల్ ల్యాబ్లను రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. పైన పేర్కొన్న వాటితోపాటు బీపీ, షుగర్, అనీమియా పరీక్షలను అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహిస్తారు. ఈ పరీక్షల రిపోర్టులను 24 గంటలలోపే ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

## ఘనంగా హోలీ సంబురాలు..





**కరకగూడెం, మార్చి 7 (మనం న్యూస్) :** హోలీ.. ఈ మాట వినగానే అందరిలో ఉత్సాహం ఉరకలెత్తుతుంది. గుప్పెడు రంగులు గుండె నిండా నింపుకుని, ఇరుగుపొరుగుతో సంతోషాలను పంచుకునే పండుగ. మనసు నిండా ఆనందం ఉప్పొంగుతుంది. చిన్నా, పెద్దా... ఆడ, మగా... పేద, ధనిక అనే తేడాలేకుండా ప్రతి ఒక్కరూ ఆనందంగా ఆడుకునే పండుగే హోలి. ఇలా అన్ని వర్గాలు భేదాలు మరిచి అత్యంత ఆనందోత్సహాలతో జరుపుకొనే పర్వదినం. ఈ పర్వదినాన్ని కరకగూడెం మండల వ్యాప్తంగా మంగళ వారం యువకులు, పిల్లలు మహిళలు, చిన్న పెద్ద ముసలి ముతక అనే తేడా లేకుండా ఒకరికి ఒకరు హోలీ శుభా కాంక్షలు చెప్పు కొని రంగు లతో పూసు కొని ఆనందో త్సహంగా జరుపుకున్నారు. చిరుమల్ల గ్రామపంచాయతీ లో సర్పంచ్ పాయం నరసింహారావుకు మహిళలు యువకులు శుభాకాంక్షలు తెలిపారు. యువకులు డప్పులు కొడుతూ రంగులు సల్లుతూ వీధులన్నీ కలయ తిరుగుతూ హోలీ సంబరాన్ని అంబరాన్ని తాకే విధంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు సర్పంచులు అధికారులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గుబ్బలమంగమ్మ గుడి అభివృద్ధికి విరాళం ..



**కరకగూడెం, మార్చి 7 (మనం న్యూస్):** మండల పరిధిలోని బట్టుపల్లి గ్రామపంచాయతిలోని గుబ్బలమంగమ్మ గుడి అభివృద్ధికి చిరుమల్ల గ్రామానికి చెందిన చందా కాంతారావు రూ 20000 నగదును మంగళవారం కుటుంబ సభ్యులతో కలసి ఆలయ కమిటీ అందచేశారు.ఈ సందర్భంగా చందా కాంతారావు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ఆర్థికంగా సహకరిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు.గుడి అభివృద్ధికి అన్ని విధాలా సహకారం అందిస్తామని అన్నారు.తల్లి దీవెనలు అందరికీ ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు, టీడీపీ నియోజకవర్గ నాయకులు చందా మధు,ఆలయ కమిటీసభ్యులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామివారి కళ్యాణ మహోత్సవం

### – హాజరైన పోలేబోయిన శ్రీవాణి దంపతులు





**కరకగూడెం, మార్చి 7 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,కరకగూడెం మండల పరిధిలోని బురదారం గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని శ్రీవాణి దంపతుల ఘనంగా నిర్వహించారు.ఈ కళ్యాణోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. నిర్వాహకులు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రతి ఏడాది వైభవంగా కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈకార్యక్రమంలో పినపాక నియోజకవర్గం నాయకులు, ప్రజలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పర్ణశాల పీహెచ్‌సీలో ఆరోగ్య మహిళ ప్రారంభం...

**దుమ్ముగూడెం, మార్చి 7 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దుమ్ముగూడెం మండలంలో గల పర్ణశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేటి నుంచి ఆరోగ్య మహిళా కార్యక్రమం అందుబాటులో ఉంటుందని స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేణుక రెడ్డి ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని వైద్యశాల పరిధిలో గల మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 8 రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. నేడు ప్రారంభమయ్యే కార్యక్రమంలో మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## హోలీ సంబరాలలో చిందులేసిన సర్పంచ్ మోహన్‌నాయక్

**కల్లూరు టౌన్, మార్చి 7 (మనం న్యూస్) :** హోలీ పండుగ సందర్భంగా మంగళ వారం హనుమ తండా పంచాయితీ లో సర్పంచ్ ధరవత్ మోహన్ నాయక్ అధ్వర్యంలో హోలీ సంబురాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోహన్ నాయక్ హాజరైన గ్రామ ప్రజలకు స్వీట్స్ పంచుతూ శీతల పానీయాలు అందిస్తూ ఏర్పాటు చేసిన డీ జే సౌండ్ పాటలతో సందడి చేస్తూ చిందులేసి అందరినీ ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి జీవితాల్లో కుటుంబాలలో సభ్యులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అందరి జీవితాలు ఎల్లప్పుడూ రంగుల ప్రపంచంలో వెలుగుతూ ఆనందంగా గడపాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, విద్యార్థులు, విద్యార్దిని లు యువకులు,మహిళలు పాల్గొన్నారు



# ఘనంగా హోలీ సంబురాలు

## – సంబురాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ





**మహబూబాబాద్, మార్చి 7 (మనం ప్రతినిధి):** మహబూబాబాద్ జిల్లాలో హోలీ వేడుకలు మంగళవారంనాడు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో జరిగిన హోళీ వేడుకలలో జిల్లాకలెక్టర్ శశాంక, జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ లతోపాటు పలువురు అధికారులు పాల్గొని సందడి చేశారు. హోలీ వేడుకల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రజలు రంగుల పండుగ ఉత్సాహంతో జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందంగా ఉత్సాహంగా గడిపారు. జిల్లా కేంద్రంలో జరిగిన హోలీవేడుకల్లో కలెక్టర్ శశాంకతో పాటు ఎస్పీ శరత్ చంద్రపవార్, అడిషనల్ కలెక్టర్ అభిలాషఅభినవ్, డిఎఫ్ఓ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు. వారితోపాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేశారు.

# గార్లలో అంబరాన్ని అంటిన హోలీ సంబరాలు





**గార్ల, మార్చి 7 (మనం న్యూస్)** : చెడుపై గెలిచిన మంచికి ప్రతీకగా చిన్న పెద్ద అనే తారతమ్యాలు లేకుండా సాంప్రదాయ బద్ధంగా జరుపుకునే హోళీ వేడుకలు గార్లలో మంగళవారంనాడు అంబరాన్ని అంటాయి.ఉదయం నుండి సాంప్రదాయ రంగులతో పెద్దలు యువత పిల్లలు ఒకరికి ఒకరు హోళీ శుభాకాంక్షలు తెలుపుకుంటు రంగులు పూసుకున్నారు.మండల వ్యాప్తంగా ప్రజలు హోళీ సంబురాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ బానోత్ వెంకన్న తన సిబ్బందితో కలసి ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటు హోళీ పండుగను ఘనంగా నిర్వహించారు. యువత డిజే చప్పుల్లతో నృత్యాలు చేసుకుంటు హోళీ సంబరాల్లో మునిగితేలారు.

# ఖమ్మం లో జిల్లా రోజ్ గార్ సృజన కేంద్రం ప్రారంభం



**ఖమ్మం, మార్చి 7(మనం న్యూస్) :** ఖమ్మం పట్టణంలో వైరా రోడ్డు పాత ఎల్ఐసి ఆఫీస్ ప్రాంతంలో దేవకీ వాసుదేవరావు కృషితో జిల్లా రోజ్ గార్ సృజన కేంద్రం డిస్ట్రిక్ట్ ఎంట్రప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ సెంటర్ ను స్వావలంబి భారత్ అభియాన్ అల్ ఇండియా ప్రముఖ్ , జాతీయ ఎస్.బి.ఎ కేంద్ర ప్రముఖ్ సతీష్ కుమార్ జి ప్రారంభించి మాట్లాడారు . దేశ యువతను స్వయం సంసిద్ధులుగా తీర్చిదిద్ది తద్వారా దేశ ప్రగతికి బాటలు వేయటానికి ఈ స్వావలంబి భారత్ అభియాన్ కేంద్రాల ముఖ్యఉద్దేశమని , దేశవ్యాప్తంగా రోజ్ గార్ సృజన కేంద్రాలు ఏర్పటుచేసి గ్రామీణ యువత ఎంట్రప్రెన్యూర్ లుగా తీర్చిదిద్దెందుకు స్వావలంబి భారత్ అభియాన్ కేంద్రాలు దోహదపడతాయని అన్నారు . ఖమ్మం లో జిల్లా రోజ్ గార్ సృజనకేంద్రం ( డిస్ట్రిక్ట్ ఎంట్రప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు కృషిచేసిన దేవకీ వాసుదేవరావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు రాష్ట్ర స్వావలంబి భారత్ అభియాన్ సభ్యులు దేవకీ వాసుదేవరావు మాట్లాడుతూ ఖమ్మం యువత ఈ కేంద్రం ద్వారా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని అలాగే కేంద్రం ద్వారా యువత తమ ఆకాంక్షలను నెరవేర్చుకుని సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని కోరారు . ఈ కార్యక్రమానికి స్వావలంబి భారత్ అభియాన్ సభ్యులు జగదీష్ , డా' సాతు లింగమూర్తి , ముక్కా హరీష్ , రమేష్ గౌడ్ మరియు పట్టణ ప్రముఖులు , యువత పెద్దసంఖ్యలో పాల్గొన్నారు .

# రంగు రంగుల రవళి హోలీ...



**తొర్రూరు, మార్చి 7 (మనం న్యూస్)** : భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో హోళీ సంబురాల్లో బీజేపీ శ్రేణులు చాలా ఉత్సాహంగా, ఆనందోత్సాహాలతో జరుపు కోవడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య మాట్లాడుతూ హోళీ భారతీయులు అత్యంత వైభవంగా జరుపుకునే విశిష్ట మైన పండుగ అని తెలిపారు. విడివిడిగా కాదు,కలివిడిగా కలిసి ఉందాం అని జీవితాలను రంగుల మయం చేసుకుంటూ ఆ నింగిలోని హరివిల్లు ప్రతీ ఇంట విరియాలి అని ఆయన ఆకాంక్షించారు.అందరితో కలిసి ఆనందం గా ప్రతీ ఒక్కరూ హోళీ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు పూసాల శ్రీమాన్,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మనబోయిన కుమార్, బీజేపీ అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్,బీజేవైఎం అర్బన్ అధ్యక్షుడు కాగు నవీన్, ప్రధాన కార్యదర్శి నూకల నవీన్, బీజేపీ అర్బన్ కార్యదర్శి గంధం రాజు, నాయకులు సుబ్రహ్మణ్యం, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# మనం మహబూబాబాద్



## జిల్లా కేంద్రంలో ఘనంగా హోలీ సంబురాలు

**మహబూబాబాద్, మార్చి 7 (మనం న్యూస్)** : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హోలీ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి ముందుగా ఎస్పి శరత్ చంద్ర పవార్ తమ సిబ్బందితో కలిసి డీజే తో కలెక్టరు కార్యాలయం చేరుకొని హోళి సంబురాలు జరుపు కున్నారు. ఆ తర్వాత కలెక్టరు శశాంక దంపతులు, డి ఎఫ్ ఓ రవి కిరణ్ దంపతులు కలిసి అదిరిపోయే స్టెప్పులతో కార్యక్రమనికి ఓ ఊపు తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ పీ శరత్ పవార్ దంపతులు, కలెక్టర్ శశాంక దంపతులు తో పాటు సీఐ, ఎస్ ఐ లు అందరూ తమ సిబ్బందితో పాటు పాల్గోన్నారు...

## ముగ్గురు ఫారెస్ట్ ఆఫీసర్ల సస్పెన్షన్

**కారేపల్లి, మార్చి7 (మనం న్యూస్) :** కారేపల్లి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని ముగ్గురు ఫారెస్ట్ అధికారులను సస్పెండ్ చేసినట్లు ఇన్చార్జి ఎఫ్ఆర్ఓ బెల్లం రాధిక మంగళవారం తెలిపారు. మండల పరిధిలోని చీమలపాడు, పాటిమీద గుంపు సెక్షన్లలో అక్రమంగా అటవీ భూములలో బోర్లు వేసేందుకు అనుమతించారని అభియోగాలు రావడంతో విచారణ చేసిన జిల్లా ఫారెస్ట్ అధికారులు ఇద్దరు బీట్ ఆఫీసర్లు రమేష్, విజయ, చీమలపాడు సెక్షన్ ఆఫీసర్ సాంబశివరావును సస్పెండ్ చేసినట్లు తెలిపారు. అక్రమంగా రైతుల వద్ద డబ్బులు వసూలు చేసి సుమారు 30 బోర్ల వరకు వేయించారని ఆరోపణలతో విచారణ చేసిన ఫారెస్ట్ జిల్లా అధికారి సిద్ధార్థ విక్రం సింగ్ సస్పెన్షన్ చేశారు. అక్రమంగా బోర్లు వేస్తున్న బోర్వెల్ యంత్రాన్ని కూడా సీజ్ చేసి ఫైన్ వేసినట్లు అధికారులు తెలిపారు.

## ఆటో వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ ఎన్నిక

**ఖమ్మం రూరల్, మార్చి 7 (మనం న్యూస్)** : మండలంలోని గోళ్లపాడు – పోలేపల్లి ఆటో వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ గడ్డమీద ఉపేందర్ పేరయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ చేపించ వలసిందిగా కోరారు ఇన్సూరెన్స్ తో ఎలాంటి సంఘటన జరిగిన కూడా ప్రతి ఆటో డ్రైవర్ కు రక్షణ కూడా ఇన్సూరెన్స్ ఒక్క ఆటోలో ప్రమాదం జరిగినప్పుడు ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్స్ ఫిట్నెస్ కచ్చితంగా ఉండాలి. ఆటో సంబంధిత కాగితాలు పూర్తి ప్రతి ఒక్కరి బాధ్యత ప్రతి డ్రైవర్ కాకి చొక్క ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులు రాజు మునేశ్ శేఖర్ ఉపేందర్ స్వామి ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఎన్నిసార్లు సిగ్గుపడదాం

ఏ దినం ఎవరికి కేటాయించినా
సంబరాలు జరిపే రోజులు కావివి
ఏదో చోట అత్యాచారం,
ఉన్మాదపు చావు చిత్రం,
చెదిరిపోయిన సంసారపు నౌకలు
రాజకీయ జోక్యంతో పాలనలో
అవినీతి మురికి కంపు,
మోసాల ద్వేషాల పరంపరలో
ముద్దు పాపలనుండి, ముదుసలి
శీలాల రంపపు కోతలకు ఎన్నిసార్లు సిగ్గుపడదాం
ఎలుగెత్తి గుండెలవసేలా
కన్నీటి వరద ఎన్నిసార్లు పారిద్దాం
ఇలాంటి విషాదోదంతాలు గర్హనీయమని
ప్రకటనలు చేస్తే సరిపోతుందా
అంతేలేని అక్రమాలకు చరమగీతం పాడేదెపుడు
సానుభూతి గీతాలు ఆలపిస్తే
మనసుకైన గాయాలు మానుతాయా
కర్మంటు, ఖర్మంటూ తోసేసి
చేతులు దులుపుకుందామా
అక్రమాలపై చెయ్యి చేసుకునేందుకు
దమ్ము చూపకపోతే జనజీవనం
సజావుగా నడుస్తుందా
ఉత్తుత్తి సభలు కాదు
సమరశంఖం పూరిద్దాం...

**(మహిళా దినోత్సవ శుభాకాంక్షలతో..)**

**– కపిల రాంకుమార్, ఖమ్మం**

# కొమరారం, బోడు మండల కేంద్రాలుగా ఏర్పాటు చేయాలి

**– ఇల్లందును రెవిన్యూ డివిజన్‌గా ప్రకటించాలి**

**–కొమరారంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, టీఎస్ టిటిఎఫ్, సిపిఐ, జిల్లా పరిషత్ చైర్మన్ సతీమణిల భారీ ప్రదర్శన, బహిరంగసభ**





**ఇల్లందు, మార్చి 7 (మనం న్యూస్)** : ఇల్లందు మండలం కొమరం గ్రామంలో మంగళవారం నూతన మండలాల సాధన కమిటీ కన్వీనర్ వాంకుడోత్ మోతిలాల్ అధ్యక్షతన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన ర్యాలీ బహిరంగ సభ కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ భారీ బహిరంగ సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఆవునూరి మధు. సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా. గుండాల ఎంపీపీ ముక్తి సత్యం లక్ష్మీదేవి పల్లి జడ్పిటిసి మీ రెడ్డి వసంత న్యూడెమోక్రసీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య లు పాల్గొని మాట్లాడుతూ కొమరారం బోడు కేంద్రాలుగా మండలాలను ఏర్పాటు చేయాలని ఇల్లందును రెవిన్యూ డివిజన్ గా గుర్తించాలని డిమాండ్ చేశారు .ఏజెన్సీ ప్రాంతంలో కొమరారం బోడు ప్రాంతాలు వెనుకబడిన ప్రాంతాలని, నూటికి నూరు శాతం షెడ్యూల్ ఏరియాలో ఉన్నాయని, 80 శాతం మంది ప్రజలు ఆదివాసీ గిరిజనులేనని, ఆర్థికంగా సామాజికంగావెనుకబడినటువంటి ప్రాంతాలని వీటిని ప్రభుత్వం మండలాలుగా గుర్తించకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి అర్హతలు లేకున్నా రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలను మండలాలుగా గుర్తించారని కానీ అర్హతలున్న కొమరారం,బోడులను మండలాలుగా ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నించారు. వీటిని మండలాలుగా గుర్తించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. ప్రస్తుత మండల కేంద్రాలకు కొమరారం ప్రాంతం సుమారుగా 25 కిలోమీటర్ల దూరంలో ఉన్నదని, రాకపోకలకు ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందారు. ఇప్పటికైనా ప్రజాభిప్రాయం మేరకు ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకొని బోడు, కొమరారం లను మండల కేంద్రాలుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.వీటితోపాటు ఇల్లందును రెవిన్యూ డివిజన్ గా గుర్తించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నూతన మండలాల సాధనకై ఈ ప్రాంత ప్రజలు ఉద్యమంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ సతీమణి లక్ష్మి న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్ర ప్రసాద్ న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా నాయకులు కే.సారయ్య, టీఎస్ టిటి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, న్యూ డెమోక్రసీ చంద్రన్న వర్గం జిల్లా నాయకులు యదలపల్లి సత్యం, జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య సతీమణి లక్ష్మి, లాయర్ సూరబాక సత్యనారాయణ,మాజీ ఆత్మ చైర్మన్ ముక్తి కృష్ణ, సర్పంచులు శ్రీను,మోకాళ్ల కృష్ణ, బానోతు సంతు, సరోజిని,రజిత, తాటి చుక్కమ్మ, ఎంపీటీసీ ఈసాల పాపమ్మ, కృష్ణ ప్రసాద్,సురేందర్, న్యూడెమోక్రసీ ఇల్లందు మండల సహాయ కార్యదర్శి చింతా ఉదయ్, అరుణోదయ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోడి శ్రీరాములు,చిరంజీవి,జోగ కాంతారావు, ఎట్టి నర్సింహా రావు, నాయకులు మూడు మాలు, జోగ కృష్ణ, మంగ్యా, సీతారాములు, కోటన్న, లక్ష్మ, హజ్యా, రాంబాబు, రవి,ప్రవీణ్, తారచందు, బహుసింగ్ తదితర నాయకులు, ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

# ఆడపిల్లల పక్షాన సమస్త సమాజం నిలబడాలి

**– గౌతమి గౌతమ్ స్పష్టీకరణ..**

**– అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కవయిత్రులకు అభినందన**




**ఖమ్మం, మార్చి 7 (మనం న్యూస్)** : తెలంగాణ సాహితి,తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ఖమ్మం వారు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆయా సంస్థల మహిళా ప్రతినిధులు పారుపల్లి.ఝాన్సీరాణి,వురిమళ్ళ.సునంద అధ్యక్షత వహించారు.ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ నృత్య కళాకారిణి గౌతమి.గౌతమ్ మాట్లాడుతూ మహిళలు సమాజంలో సమస్త రంగాల్లో తమ ప్రతిభా పాటవాలను సమర్థవంతంగా ప్రదర్శిస్తున్నారని, ఆత్మ విశ్వాసంతో అవరోధాలను అధిగమిస్తూ పురోగమించాలని ఆకాంక్షించారు.మహిళా దినోత్సవాలంటే కేవలం మహిళల్ని ఒక్క రోజు సత్కరించుకునే సందర్భమే కాదని యుగయుగాల అణచివేతలకు ,వివక్షతలకు వ్యతిరేకంగా మహిళలు తమ హక్కుల కోసం పోరాడే స్ఫూర్తిని పొందడానికి సంకేతమని గుర్తు చేశారు.ఈ సందర్భంగా శ్రీమతి మనోరమ మహిళలపై రూపొందించిన దృశ్యరూపకాన్ని ఆవిష్కరించారు..మార్పు కోసం పేరిట ప్రాంగణంలో ప్రారంభించిన సంతకాల ఉద్యమాన్ని తన తొలి సంతకంతో ప్రారంభించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న మహిళా ప్రాంగణ అధికారి వేల్పుల.విజేత మాట్లాడుతూ మహిళలు విద్యావంతులు కావాలని స్వావలంబన సాధించి తమ కాళ్ళపై తాము నిలబడాలని మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు.కవితలను చదివిన కవయిత్రులను అభినందించారు.మరో అతిథి అసిస్టెంట్ కమీషనర్ మల్లీశ్వరి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధి రంగాల్లో మహిళలు అనేక వివక్షతలను ఎదుర్కొంటున్నారని,అవమానాలకు గురి అవుతున్నారని, ఇటువంటి అప్రజాస్వామిక అరాచక చర్యలను అంతమొందించాలని అభివృద్ధి పథంలో దూసుకుపోతూ ధిక్కార స్వరం వినిపించాల్సిన అవసరం ఉందని అన్నారు.నలభై మంది కవయిత్రులు తమస స్ఫూర్తివంతమైన కవితలను వినిపించి ఆలోచింపజేశారు. అనంతరం మహిళా కవయిత్రులు, రచయితలను ఘనంగా సన్మానించారు. ఈ సభలో కవయిత్రులు రూపారుక్మిణి, ఫణిమాధవి,రాధ,నవజీవన ప్రియ, మనోరమ, తేజశ్రీ,సుచరిత,జిగీష,శైలజ ప్రముఖ కవులు,సాహితీ వేత్తలు అట్లూరి.వెంకటరమణ, పోతగాని.సత్యనారాయణ, కటకోర్ఘ్వల రమేష్,నాటక రచయిత దేవేంద్ర, గాయకుడు సదానందం, అంబేద్కర్ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ చావా జ్యోతి వారి విద్యార్థినులు పాల్గొన్నారు..

# కేసీఆర్ ప్రభుత్వంలోనే.. మహిళలకు పెద్ద పీట..

**– పెద్దన్నగా .. అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు..**

**– ఆడబిడ్డలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు..**

**– వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్..**



**వైరా, మార్చి 7 (మనం న్యూస్)** : రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కు మహిళలంటే అపారమైన గౌరవమని.. ఇంటి పెద్దన్నగా మహిళా సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ పేర్కొన్నారు వైరా లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలోని మహిళా సోదరిమణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు ఆయన తెలిపారు గత 8 ఏళ్లుగా కెసిఆర్ నాయకత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నారని.. మహిళలు పతాక స్థాయిలో నిలబెట్టేందుకు ఆడపిల్ల వివాహానికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 1,00116 రూపాయలు, ఆడపిల్ల జన్మిస్తే 13000 నగదు కెసిఆర్ కిట్ అంతేకాకుండా మహిళల కోసం ప్రత్యేక ఆసుపత్రులు ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు.. రాబోయే ఎన్నికల్లో కెసిఆర్ ను మహిళలందరూ మరోసారి ఆశీర్వదించాలని అత్యధిక మెజార్టీతో గెలిపించి మరింత మహిళా సాధికారికతకు తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు

# కార్లతో భారీ ర్యాలీ

**సండ్ర ఆధ్వర్యంలో ఎంపీలకు ఘన స్వాగతం**

**సత్తుపల్లి, మార్చి 7 (మనం న్యూస్)** : వేంసూరు మండలం కందుకూరు గ్రామం నందు శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మహోత్సవం పురస్కరించుకొని నాలుగు రోజులు కబాడీ పోటీలు, ఒంగోలు జాతి వృషభ రాజమలు బండలాగు బల ప్రదర్శనను వీక్షించేందుకు విచ్చేసిన రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్ రావుకు, సత్తు పల్లి లో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తన క్యాంపు కార్యాలయంలో స్వాగతం పలికి, అనంతరం కార్ల ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు, ఈ ర్యాలీ ఎన్టీఆర్ నగర్, రేజర్ల లింగపాలెం, వేంసూరు, మర్లపాడు, వెంకటాపురం మీదుగా కందుకూరు గ్రామానికి చేరుకుంది, ఈ కార్యక్రమంలో, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఎంపీపీ దొడ్డ హైమావతి శంకర్రావు, శీలపు రెడ్డి హరికృష్ణ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మోనార్క రఫీ, మల్లూరు అంకం రాజు, పలువురు వార్డు కౌన్సిలర్లు తో పాటు, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు, మండలాల ఎంపీటీసీలు జడ్పిటిసిలు, సర్పంచులు,టిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# అక్రమ ఇసుక రవాణాలో ట్రాక్టర్ల ఓనర్ల మధ్య ఘర్షణ

**– రాయితో దాడి : వ్యక్తికి తీవ్ర గాయాలు**

**– ముజాహిద్‌పురంలో పదుల సంఖ్యలో డంపింగ్ యార్డులు**



**తిరుమలాయపాలెం, మార్చి 7 (మనం న్యూస్)** : అక్రమ ఇసుకను తరలించే క్రమంలో ఇసుక ట్రాక్టర్ ఓనర్ల మధ్య గొడవలు,దాడులు జరిగిన సంఘటన తిరుమలాయపాలెం మండలం ముజాహిద్ పురం గ్రామంలో చోటుచేసుకుంది, మరిపెడ మండలం, తానంచర్ల, మూలమర్రి తండా, గ్రామాల ఆకేరు వాగు నుంచి ఇసుక అక్రమ మాఫియాదారులు రాత్రి పగలు వందల సంఖ్యలో ఇసుక అక్రమ రవాణా చేస్తూ తిరుమలాయపాలెం మండలం ముజాహిద్ పురం గ్రామలో వందల సంఖ్యలో డంపింగ్ చేసి ఆ గ్రామ ట్రాక్టర్ డ్రైవర్లకు విక్రయిస్తున్నారు, ఒక ట్రాక్టర్ ఓనర్ కు మాత్రమే అక్రమ ఇసుక విక్రయిస్తున్నారని ముజాహిద్ పురం గ్రామానికి చెందిన ట్రాక్టర్ ఓనర్ల మధ్య ఘర్షణలు తలెత్తాయి, చిలికి చిలికి గాలి వాన అయినట్టు ఇరువర్గాల మధ్య మాటలు పెరిగి రాళ్లతో దాడి చేసుకోవడంతో ఆ గ్రామానికి చెందిన పుల్లూరు మధు అను వ్యక్తి తీవ్ర గాయాల పాలయ్యాడు, దీంతో ఆ గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని, ఇసుక మాఫియా పై పలుమార్లు వార్త కథనాలు వచ్చిన వారిపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందని ఆ గ్రామ ప్రజలు అంటున్నారు. ఈ అక్రమ రవాణిలో అధికార పార్టీకి చెందిన కొందరి హస్తం ఉందని బాధితుడి బంధువులు అంటున్నారు, తక్షణమే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్న, వీరికి అండగా ఉన్నటువంటి కారకులను శిక్షించాలని గ్రామ ప్రజలు అంటున్నారు.